నిర్భయవార్త
తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA
Digital Editions
www.nirbhayavaartha.in
https://nirbhayavaartha.in

నిర్భయవార్త
తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA TELUGU DAILY



సంపుటి : 13 సంచిక : 178 రంగారెడ్డి | గురువారం 29 అక్టోబర్ 2026 | ఎడిటర్ : బవనారి రవికుమార్ | 28-10-2026 october | పేజీలు : 8 | వెల : రూ॥ 1-00

Circulated To: Hyderabad-Rangareddy-Nizamabad-Warangal-Mulugu-Yadadri-Nalgonda-Karimnagar-Khammam-Medak-Sangareddy-Siddipet-Medchal-Jagityal-Vemulawada

ఎస్టీపీలపై ఏఐ నిఘా

ట్రీటెడ్ వాటర్ నాణ్యతపై రాజీ వద్దు

- శుద్ధి ప్లాంట్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలి
- ప్రభుత్వ కార్యాలయాల్లో 100% శుద్ధిచేసిన నీటి వినియోగం
- నవంబర్ 1నుంచి ఆదేశాలు అమలు చేయాలి
- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు



నిర్భయవార్త ప్రతినిధి : మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీలు), శుద్ధి చేసిన నీటి వినియోగంపై బుధవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. నీటి శుద్ధి ప్లాంట్లలో కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతను వినియోగించాలని, శుద్ధి చేసిన నీటి నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు. నగరంలో ట్రీటెడ్ వాటర్ వినియోగాన్ని విస్తృతం చేయడంతోపాటు, శుద్ధి ప్లాంట్ల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. ఎస్టీపీల పనితీరు, శుద్ధి చేసిన నీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్లాంట్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని సీఎం సూచించారు. ఏఐ ఆధారిత సాంకేతికతతో నీటి శుద్ధి ప్రక్రియను పర్యవేక్షించడం ద్వారా నాణ్యత ప్రమాణాలను మెరుగ్గా అమలు చేయవచ్చని పేర్కొన్నారు. శుద్ధి చేసిన నీటి సరఫరా, వినియోగం, ప్లాంట్ల నిర్వహణలో పారదర్శకత ఉండాలని ఆదేశించారు. ట్రీటెడ్ వాటర్ ప్లాంట్లపై హైడ్రా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్లాంట్ల నుంచి విడుదలయ్యే నీరు నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉందో లేదో క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో శుద్ధి చేసిన నీటిని వంద శాతం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. నీటి అవసరాల కోసం సాధ్యమైన చోట్ల ట్రీటెడ్ వాటర్‌ను వినియోగించడం ద్వారా మంచినీటి వనరులపై ఒత్తిడిని తగ్గించవచ్చని పేర్కొన్నారు. రైల్వే, మెట్రో వ్యవస్థలను కూడా ట్రీటెడ్ వాటర్ వినియోగ పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేస్తూ శుద్ధి చేసిన నీటి వినియోగానికి అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించడంతోపాటు, శుద్ధి చేసిన నీటిని తిరిగి ఉపయోగించే విధానాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

ట్యాంకర్లకు ట్రాకింగ్ వ్యవస్థ

ట్రీటెడ్ వాటర్ సరఫరా చేసే ట్యాంకర్ల కదలికలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ట్యాంకర్లు ఎక్కడి నుంచి నీటిని తీసుకుంటున్నాయి, ఎక్కడికి సరఫరా చేస్తున్నాయి అనే వివరాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. దీనివల్ల సరఫరా వ్యవస్థను సమర్థంగా పర్యవేక్షించడంతోపాటు, నీటి వినియోగంలో పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రైవేట్ రంగంలో ఎస్టీపీల ఏర్పాటును ప్రోత్సహించాలని రేవంత్ రెడ్డి సూచించారు. మురుగునీటిని శుద్ధి చేసి తిరిగి వినియోగంలోకి తీసుకురావడానికి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు కలిసి పనిచేయాలని పేర్కొన్నారు. శుద్ధి చేసిన నీటికి డిమాండ్ పెంచేలా పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు, ఇతర ప్రధాన వినియోగదారులను ఈ విధానంలో భాగస్వాములను చేయాలని అధికారులకు సూచించారు.



తన జన్మదినం సందర్భంగా ఎంసీఆర్ హెచ్ ఆర్డీ బోధి పెవిలియన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారిని మర్యాదపూర్వకంగా కలిసిన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఢిల్లీకి రైళ్ల కేటాయింపునకు నో

- సికింద్రాబాద్ రైల్వే నిలయం ఎదుట కాంగ్రెస్ మెరుపు ధర్నా
- పాల్గొన్న పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు, ఎమ్మెల్యేలు
- మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణుల నినాదాలు

నిర్భయవార్త ప్రతినిధి : సికింద్రాబాద్ రైల్వే నిలయం ఎదుట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మెరుపు ధర్నా నిర్వహించారు. నవంబర్ 1న ఢిల్లీలో పార్టీ తలపెట్టిన నిరసన కార్యక్రమానికి హాజరయ్యేందుకు రైళ్ల కేటాయింపు విషయంలో అడ్డంకులు సృష్టిస్తున్నారంటూ రైల్వే అధికారుల తీరును నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. రైల్వే నిలయంలోని జనరల్ మేనేజర్ (జీఎం) కార్యాలయం ఎదుట కాంగ్రెస్ శ్రేణులు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు

ఈ ధర్నాలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్, శ్రీ గణేశ్, డీసీసీ అధ్యక్షులు మోత రోహిత్, దీపక్ జాన్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ఖమ్మం ఎంపీ రఘురామ్ రెడ్డి సైతం నిరసనలో పాల్గొని కాంగ్రెస్ శ్రేణులకు మద్దతు తెలిపారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సికింద్రాబాద్ రైల్వే నిలయానికి చేరుకున్నారు. జీఎం కార్యాలయం ఎదుట బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఢిల్లీలో నిర్వహించనున్న పార్టీ కార్యక్రమానికి వెళ్లేందుకు రైళ్ల సౌకర్యం కల్పించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని నాయకులు ఆరోపించారు. నవంబర్ 1న ఢిల్లీలో నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ నిరసనకు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరయ్యేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో రవాణా సౌకర్యాల విషయంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు కోరుతున్నారు.



మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు

నవంబర్ 1న ఢిల్లీలో జరిగే కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమానికి కార్యకర్తలు, నాయకులు హాజరయ్యేందుకు రైళ్లను కేటాయించకుండా అడ్డుకుంటున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కుకు ఆటంకాలు కల్పించవద్దని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినదిస్తూ రైల్వే అధికారుల దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. రైల్వే నిలయం ఎదుట జరిగిన ఈ మెరుపు ధర్నాతో ఆ ప్రాంతంలో రాజకీయ సందడి నెలకొంది. నగరంలోని పలు ప్రాంతాల నుంచి కార్యకర్తలు తరలిరావడంతో నిరసన కార్యక్రమం ప్రాధాన్యం సంతరించుకుంది.



సబిత, కార్తీక్ రెడ్డి హౌస్ అరెస్ట్

మూసీ ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా అడ్డగింత

- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు
- మూసీ ప్రాజెక్టు పేరుతో రూ.1.50 లక్షల కోట్ల దోపిడీకి కుట్ర
- రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్



నిర్భయవార్త ప్రతినిధి : మూసీ పరివాహక ప్రాంతంలో నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి కార్తీక్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను వినిపించేందుకు వెళ్తున్న ప్రతిపక్ష నేతలను అడ్డుకోవడం అప్రజాస్వామికమని విమర్శించారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజల తరఫున బీఆర్ఎస్ చేస్తున్న పోరాటాన్ని అడ్డుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ఈ మేరకుఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు.

ఇందిరమ్మ పాలన అంటే ఎమర్జెన్సీ రోజులేనా?

సబితాఇంద్రారెడ్డి, కార్తీక్‌రెడ్డిలనుహౌస్ అరెస్ట్ చేయడాన్ని తప్పుబట్టిన కేటీఆర్.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం సరైన విధానం కాదన్నారు. 'ఇందిరమ్మ పాలన అంటే ఆనాటి ఎమర్జెన్సీ రోజులేనా?' అని ప్రశ్నించారు. ప్రతిపక్ష నేతల గొంతు నొక్కే ప్రయత్నాలను ప్రజాక్షేత్రంలో ఎదుర్కొంటామని పేర్కొన్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేటీఆర్ ఆరోపించారు. ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలకు సంబంధించిన అంశాలపై ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడించే అవకాశాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల తరఫున ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నాయకులను అడ్డుకోవడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని వ్యాఖ్యానించారు.

నిర్భయవార్త

సంపాదకీయం

గురువారం 29 అక్టోబర్ 2026

వేల టీచర్లకు వెలుగునిచ్చి..!

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని వేలమంది ఉపాధ్యాయులను తయారు చేసిన ఉత్తమ అధ్యాపకురాలు, పాఠ్యపుస్తకాల రచయిత, తెలుగు భాష అమలు కోసం, ఉన్నతీకరణ కోసం, అలుపెరుగని పోరాటం చేసిన మాతృభాషా ప్రేమికురాలు, డా. సరోజన బండ. అక్టోబర్ 22న అమెరికాలోని వర్జీనియాలో తుదిశ్వాస విడిచారు. 1941 ఏప్రిల్ 3న సిద్దిపేట జిల్లాలోని (ఒకప్పుడు వరంగల్ జిల్లా) మారుమూల గ్రామమైన లద్నూర్‌లో మల్లయ్య, అంబమ్మ దంపతులకు సరోజన జన్మించారు. ఆ రోజుల్లో కేవలం దొరలు, ధనికులు మాత్రమే విద్యను అందిపుచ్చుకునేవారు. అలాంటిది ఒక పద్మశాలీ బిడ్డగా పాఠశాలకు వెళ్లి చదువుకోవడం చాలా గొప్ప విషయం. సమాజ వ్యతిరేకతలను పట్టించుకోకుండా ఆమె తన విద్యాభ్యాసాన్ని కొనసాగించారు. 1963లో సికింద్రాబాద్‌లోని బోయిగూడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయినిగా ఉద్యోగంలో ప్రవేశించారు. ఉద్యోగం చేస్తూనే ఎ.ఎన్.రావు మార్గదర్శకత్వంలో ఏ శిక్షణా లేకుండా పదో తరగతి పూర్తి చేశారు. ఆ తర్వాత ప్రీ యూనివర్సిటీ కోర్సు, బీఏ, బీఈడీ పూర్తిచేశారు. 1974లో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎంఏ తెలుగు పట్టా పొందారు. పీజీ అనంతరం కూడా తాను ఇంకా ఉన్నత విద్యనభ్యసించాలని సరోజన నిశ్చయించుకున్నారు. ఇదే ఆమెను 1976లో మాస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ డిగ్రీ (ఎంఈడీ) పూర్తి చేసేలా చేసింది. 1992లో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి 'పాఠశాల స్థాయిలో ఆంధ్రప్రదేశ్ పాఠ్యపుస్తకాల్లో స్త్రీ హోదా చిత్రణ గురించిన అధ్యయనం' అనే అంశంపై పరిశోధన చేసి, పీహెచ్‌డీ పట్టా పొందారు. విద్యావంతురాలైన ఆమె రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్‌టీ)లో చేరి 45 పాఠ్యపుస్తకాలకు రూపకల్పన చేశారు. రాష్ట్ర ఉన్నత విద్యా అధ్యయన సంస్థలో ప్రొఫెసర్‌గా ఎదిగి, ఎంతో మందిని ఉపాధ్యాయులుగా, తెలుగు పండితులుగా తీర్చిదిద్దారు. 'ఇల్లాలి చదువు ఇంటికే కాదు, ప్రపంచానికే వెలుగు' అని సరోజన నిరూపించారు. ఆమె ఒక్కరే చదవడం కాదు, తన కుటుంబ సభ్యులందరినీ చదువుకోవాలని ప్రోత్సహించేవారు. చదువుకోలేని, ఫీజులు కట్టలేని వారికి తానే ఫీజులు కట్టి మరీ చదివించేవారు. సంగీతం వినడమన్నా, పుస్తక పఠనమన్నా, సొంత బాణీలో పాటలు పాడడమన్నా, గ్రామీణ జీవనశైలిని ఆచరించడమన్నా సరోజన ఎనలేని ఆసక్తిని ప్రదర్శించేవారు. ఆంధ్రప్రదేశ్ టెక్స్ట్‌బుక్ కమిటీలో సభ్యులుగా ఉన్నప్పుడు వివిధ పాఠ్య పుస్తకాలు వెలువడ్డాయి. 'అనియత విద్య' పాఠ్యపుస్తకాల రచనలోనూ ఆమె పాల్గొన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారు రూపొందించిన నవోదయ పాఠ్య పుస్తకాలు, సీబీఎస్‌ఈ సిలబస్ తెలుగు పాఠ్యపుస్తకాలకు సంపాదకులుగా, విషయ, భాషా నిపుణులుగా వ్యవహరించారు. మానవ వనరుల మంత్రిత్వ శాఖ వారి ఆధ్వర్యంలో గిరిజన పాఠ్య పుస్తకాలను గోండీ, సవర భాషల్లో రచించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం దూరవిద్య తెలుగు బోధనా పద్ధతుల రచనలో పాల్గొన్నారు. తెలుగు అకాడమీ వారు ప్రచురించిన తెలుగు బోధనా పద్ధతులు గ్రంథానికి, ఆనాటి పదో తరగతి ఉపవాచకం 'విశ్వమాత థెరీసా'కు సరోజన సంపాదకురాలు. వివిధ అంశాలకు సంబంధించి ఆమె రచించిన పాటలు, ప్రసంగాలు, రూపకాలు ఎన్నో ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం నుంచి ప్రసారమయ్యాయి. రేడియోలో పాకాల యశోదారెడ్డి 'మహాలక్ష్మి ముచ్చట్లు' వినిపిస్తే అదే కోవలో సరోజన బండ 'లచ్చుమమ్మ ముచ్చట్లు' వినిపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యాశాఖ పక్షాన 1994లో ఇంగ్లాండులోని లీడ్స్ యూనివర్సిటీలో 'ప్రాథమిక విద్య పాఠ్యప్రణాళిక నిర్మాణం, పాఠ్యపుస్తక రచన'లో శిక్షణ పొందారు. అనంతరం ఆమె సంపాదకత్వం వహించిన రెండో తరగతి తెలుగు వాచకం దాదాపు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని విద్యార్థులకు ఇరవై ఏళ్ల పాటు పాఠ్యపుస్తకంగా ఉంది. సప్తస్వరాలు, ఒక పూవు పూసింది, ఎర్రమందారం, అక్షర రూపాలు అనే కవితా సంపుటాలు, అనంత వైభవం అనే సావనీర్‌ను వెలువరించారు. లచ్చుమమ్మ ముచ్చట్లు (రేడియో ముచ్చట్లు), ప్రకృతికే ఆభరణాలు (రేడియో నాటకాలు), అక్షరమే ఆయుధం (రేడియో ప్రసంగాలు), గాలిపడిగెలు (మ్యూజింగ్స్), సరోజం (ఆత్మకథ), వాచకాలు మన వారసత్వ సంపద (తెలుగు వాచకాల నాణ్యతపై వ్యాసాలు), ఇండియా కథలు--అమెరికా వెతలు అనే పుస్తకాలను వెలువరించారు. ఇవిగాక నిజాం కాలం నాటి అనేక యథార్థ సంఘటనలను 'బర్రెంక చెట్టు ఒక యాది..' లాంటి ఎన్నో కథలుగా రచించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఒకటి నుంచి పదో తరగతి వరకు అందుబాటులోకి వచ్చిన తెలుగు పాఠ్యపుస్తకాలు విద్యార్థుల స్థాయికి తగ్గట్టుగా లేవని వివిధ పత్రికల్లో వ్యాసాలు రాసి ఆందోళనను వెలిబుచ్చారు. అలాగే లోకాయుక్తలో కేసు వేసి అమెరికా నుంచే విచారణలో పాల్గొన్నారు. తుది తీర్పును వెలువరించిన లోకాయుక్త... పాఠ్యపుస్తకాల రూపకల్పనలో సరోజన లాంటి విద్యావేత్తల సూచనలు పరిగణనలోకి తీసుకోవాలని ఆనాటి పాఠశాల విద్యా సంచాలకులను ఆదేశించింది. నేటి విద్యార్థుల్లో తెలుగు భాష పట్ల ఆసక్తి తగ్గిపోతోందని దానికి ప్రభుత్వాలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాధ్యత వహించాలనేవారు సరోజన. తన ఆత్మకథ 'సరోజం'లో కూడా గత ఎనిమిది దశాబ్దాల సామాజిక పరిణామాలను చాలా దగ్గరగా పరిశీలించి, కాలగతిలో జీవన విధానంలోని తారతమ్యాలను అక్షరీకరించారు. తన ఉద్యోగ జీవితంలో కూడా నిరంతరం పోరాడేవారు. లంచగొండితనం అన్నా, లాబీయింగ్ అన్నా మండిపడేవారు. నందమూరి తారక రామారావు, డా. సి.నారాయణరెడ్డి, పి.వి.నరసింహారావుల ప్రశంసలు పొందారు. తెలంగాణ ప్రభుత్వ విశిష్ట మహిళా పురస్కారం, తెలుగు విశ్వవిద్యాలయం ప్రతిభా పురస్కారం వంటివి ఎన్నో అందుకున్నారు. అమెరికాలోనూ అనేక పురస్కారాలు అందుకున్నారు. తుదిశ్వాస దాకా కూడా ఆమె విద్యార్థుల గురించి, తెలుగు భాషా వికాసం గురించి తపనపడ్డారు. సమ సమాజం కోసం తపనపడే సరోజన లాంటి విదుషీమణి, విద్యావేత్త, మానవతామూర్తి, రచయిత్రి, అధ్యాపకురాలు ఉండడం చాలా అరుదు. ఆమె మరణం సామాజిక సంక్షేమ చింతనాపరులకు, ఉభయ తెలుగు రాష్ట్రాల విద్యా రంగానికి, తెలుగు భాషా వికాసానికి తీరని లోటు.

నీరు హక్కు.. సరుకు కాదు..

జీవో160ను పునఃపరిశీలించాలి!

ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ గృహాలకు నీటి మీటర్లు, వినియోగ ఆధారిత ఛార్జీల విధానం ప్రజారోగ్యం, ఆర్థిక స్థోమత, గ్రామీణ ప్రజలకు ప్రభుత్వం కల్పించాల్సిన మౌలిక హక్కులపై కీలక ప్రశ్నలను లేవనెత్తుతోంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని గృహాల తాగునీటి కనెక్షన్లకు మీటర్లు ఏర్పాటు చేసి, వినియోగాన్ని బట్టి ఛార్జీలు వసూలు చేయాలని తీసుకున్న నిర్ణయం గ్రామీణ ప్రజలపై అదనపు ఆర్థిక భారాన్ని మోపుతుందనే ఆందోళనలకు దారితీసింది. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ నిర్ణయం మరింత చర్చనీయాంశంగా మారింది. కేంద్ర ప్రభుత్వ జల్ జీవన్ మిషన్ మార్గదర్శకాలకు అనుసంధానంగా జారీ చేసిన జీవో ఎంఎస్ నంబర్ 160 ద్వారా గ్రామీణ తాగునీటి వ్యవస్థను యుటిలిటీ ఆధారిత నిర్వహణ విధానంలోకి మార్చాలని ప్రభుత్వం ప్రతిపాదించింది.ఈ మార్గదర్శకాల ప్రకారం గృహాలకు నీటి మీటర్లు ఏర్పాటు చేయడం, వినియోగించిన నీటి పరిమాణం ఆధారంగా ఛార్జీలు వసూలు చేయడం, తాగునీటి వ్యవస్థ నిర్వహణలో స్థానిక సమాజ భాగస్వామ్యాన్ని పెంచడం ప్రధాన లక్ష్యాలుగా పేర్కొన్నారు. గ్రామాల వెలుపల భారీ స్థాయిలో నీటి సరఫరా, రవాణాను నిర్వహించే వ్యవస్థలను మాక్రో యుటిలిటీస్గా, గ్రామాల్లోని పంపిణీ వ్యవస్థలను గ్రామపంచాయతీలు, గ్రామ నీరు--పారిశుధ్య కమిటీల ద్వారా నిర్వహించే వ్యవస్థలను మైక్రో యుటిలిటీస్గా విభజించారు.విద్యుత్ బిల్లులు, మోటార్ల మరమ్మతులు, పైపులైన్ల నిర్వహణ, నీటి నాణ్యత పరీక్షలు వంటి ఖర్చులను భరించేందుకు ఆదాయం అవసరమని ప్రభుత్వం వాదించవచ్చు. అయితే, కీలకమైన ప్రశ్న ఒక్కటే: ఒక కుటుంబం ఆర్థిక స్థోమతను బట్టి తాగునీటి హక్కును నిర్ణయించవచ్చా?

నీరు జీవించే హక్కులో అంతర్భాగం

భారత రాజ్యాంగంలో నీటి హక్కును ప్రత్యేకంగా ప్రాథమిక హక్కుగా పేర్కొనకపోయినా, జీవించే హక్కును కల్పించే రాజ్యాంగంలోని 21వ అధికరణ పరిధిలో సురక్షిత తాగునీటి హక్కును న్యాయస్థానాలు గుర్తించాయి. పైపులైన్లు వేయడం, కుళాయిలు ఏర్పాటు చేయడంతో ప్రభుత్వ బాధ్యత ముగియదు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ సురక్షిత తాగునీటికి దూరం కాకుండా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. నీరు జీవనానికి, ఆరోగ్యానికి, మానవ గౌరవానికి అత్యవసరం. కలుషిత నీరు అనేక వ్యాధులకు కారణమవుతుంది. క్యాన్సర్ రోగులు, డయాలసిస్ చేయించుకునేవారు, హెచ్ఐవీతో జీవిస్తున్నవారు, నీటి ద్వారా వ్యాపించే వ్యాధులతో బాధపడేవారు సురక్షితమైన నీటిని నిరంతరం పొందడం ఎంతో అవసరం. ఇప్పటికే వైద్య ఖర్చులతో నతమతమవుతున్న కుటుంబాలపై అదనపు నీటి ఛార్జీలు మరింత ఆర్థిక భారాన్ని మోపుతాయి. తాగునీటిని అందరికీ అందుబాటులో ఉండాల్సిన అత్యవసర ప్రజాసేవగా కాకుండా, డబ్బు చెల్లించి కొనుగోలు చేయాల్సిన సరుకుగా



పరిగణించే విధానం సామాజిక న్యాయ సూత్రాలకు విరుద్ధం.

గ్రామపంచాయతీలపై అదనపు ఆర్థిక భారం

గ్రామీణ స్థానిక సంస్థలపై విధిస్తున్న ఆర్థిక బాధ్యతలు కూడా ఆందోళన కలిగిస్తున్నాయి. నివేదికల ప్రకారం, కొండ ప్రాంతాల్లోని గ్రామపంచాయతీలకు, అలాగే ఎస్సీ, ఎస్టీ జనాభా కలిపి 50 శాతానికి మించి ఉన్న గ్రామపంచాయతీలకు 5 శాతం, మిగిలిన గ్రామపంచాయతీలకు 10 శాతం వాటా చెల్లించే బాధ్యతను ప్రతిపాదించారు.ఇప్పటికే పారిశుధ్యం, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు, ఇతర మౌలిక సదుపాయాల నిర్వహణకు నిధుల కొరతను ఎదుర్కొంటున్న అనేక గ్రామపంచాయతీలపై అదనపు భారం పడనుంది. తగిన ఆర్థిక సహాయం, స్థిరమైన నిధుల కేటాయింపు లేకుండా ఈ బాధ్యతలను బదిలీ చేస్తే గ్రామపంచాయతీలు తమ ప్రాథమిక విధులను సక్రమంగా నిర్వహించడం కష్టమవుతుంది. ఈ వాటా శాతాలను నిర్ణయించడానికి ప్రాతిపదిక ఏమిటి? నిధులను గ్రామపంచాయతీలు ఏ వనరుల నుంచి సమకూర్చుకోవాలి? ఆర్థికంగా వెనుకబడిన గ్రామాలకు ఎలాంటి రక్షణ ఉంటుంది? ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. స్థానిక స్వపరిపాలనను బలోపేతం చేయాలి తప్ప, నిధులు లేని బాధ్యతలను గ్రామాలపై మోపకూడదు.

ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు ప్రత్యేక రక్షణ అవసరం

సురక్షిత తాగునీరు ఇప్పటికే సమస్యగా ఉన్న ప్రాంతాల్లో ఈ నిర్ణయం మరింత ఆందోళనకరం. అనంతపురం జిల్లాలోని కొన్ని ప్రాంతాలు, మార్కాపురం, ఒంగోలు పరిసర ప్రాంతాలు నీటి నాణ్యత, భూగర్భజలాల లభ్యత, నిరంతర సరఫరా వంటి సమస్యలను ఎదుర్కొంటున్నాయి.ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాల్లో సమస్య నీటి వినియోగ పరిమాణానికే పరిమితం కాదు. ప్రజలకు సరఫరా చేస్తున్న నీరు తాగడానికి సురక్షితంగా ఉందా లేదా అన్నదే ప్రధాన ప్రశ్న. కలుషిత నీరు, అస్తవ్యస్త సరఫరా, తగిన మౌలిక సదుపాయాల కొరత కొనసాగుతున్నప్పుడు అదనపు ఛార్జీలు విధించడం ప్రజలపై అన్యాయమైన భారాన్ని మోపడమే అవుతుంది.తీవ్రమైన ఆరోగ్య సమస్యలు, డయాలసిస్ అవసరాల కారణంగా చర్చలో నిలిచే ఏ. కొండూరు, ఉద్దానం వంటి ప్రాంతాలపైనా ప్రత్యేక దృష్టి అవసరం. ఈ ప్రాంతాల పరిస్థితులు సురక్షిత తాగునీరు, సమర్థవంతమైన ప్రజారోగ్య వ్యవస్థ ఎంత అవసరమో తెలియజేస్తున్నాయి.ప్రభుత్వం సురక్షిత తాగునీటిని తగిన స్థాయిలో అందించలేని పరిస్థితుల్లో, ఆ సేవ కోసం ప్రజలపై అదనపు ఛార్జీలు విధించడం సమర్థనీయం కాదు.

జల్ జీవన్ మిషన్: స్థిరత్వమా? వ్యాపారీకరణా?

గ్రామీణ కుటుంబాలకు కుళాయి ద్వారా తాగునీరు అందించడమే జల్ జీవన్ మిషన్ ప్రధాన లక్ష్యం. పంపులు, పైపులైన్లు, శుద్ధి వ్యవస్థల నిర్వహణకు నిధులు అవసరం. నీటి వృథాను నివారించడం కూడా సమంజసమైన లక్ష్యమే. అయితే, నిర్వహణకు నిధులు అవసరమనే కారణంతో ప్రతి కుటుంబంపై ఒకే తరహాలో వినియోగ ఆధారిత ఛార్జీలు విధించడం సమర్థనీయం కాదు.మీటర్ల ద్వారా నీటి వినియోగాన్ని పర్యవేక్షించవచ్చు. కానీ కలుషిత నీరు, సరఫరాలో అంతరాయాలు, మౌలిక సదుపాయాల వైఫల్యాలు, అసమాన పంపిణీ వంటి సమస్యలను మీటర్లు మాత్రమే పరిష్కరించలేవు. ప్రజా మౌలిక సదుపాయాల నిర్వహణ ఖర్చులను పేద కుటుంబాలపై అధికంగా మోపకూడదు. ఈ విధానాన్ని అమలు చేయడానికి ముందు ప్రభుత్వం ఛార్జీల వివరాలు, కుటుంబాలపై పడే అంచనా వ్యయం, రాయితీలు, మినహాయింపులు, ఫిర్యాదుల పరిష్కార విధానాలను బహిరంగంగా ప్రకటించాలి. సరఫరా సక్రమంగా లేనప్పుడు లేదా నీటి నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేనప్పుడు వినియోగదారులకు ఎలాంటి రక్షణ కల్పిస్తారో స్పష్టం చేయాలి.ప్రతి కుటుంబానికి కనీస అవసరాలకు సరిపడా సురక్షిత తాగునీటిని ఉచితంగా లేదా అందుబాటు ధరలో అందించాలి. తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలు, వృద్ధులు, దివ్యాంగులు, తీవ్రమైన వైద్య ఖర్చులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రత్యేక రక్షణ కల్పించాలి.


ఆదాయం కంటే ప్రజారోగ్యమే ముఖ్యం

స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు ఈ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ప్రజాభిప్రాయ సేకరణకు ప్రాధాన్యం ఇవ్వాలి. విధానం వల్ల కలిగే ఆర్థిక పరిణామాలను గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు అర్థం చేసుకునేలా వివరించి, వారి అభ్యంతరాలను స్వీకరించిన తరువాతే అమలుపై నిర్ణయం తీసుకోవాలి.ప్రపంచ జనాభాలో భారతదేశం వాటా సుమారు 17 శాతం కాగా, ప్రపంచ మంచినీటి వనరుల్లో మన వాటా దాదాపు 4 శాతం మాత్రమే. అందువల్ల నీటి సంరక్షణ, సమర్థవంతమైన పంపిణీ, స్థిరమైన నిర్వహణ అత్యవసరం. అయితే, నీటి కొరతను సాకుగా చూపి సురక్షిత తాగునీటిని పేదలకు అందనంత భారంగా మార్చకూడదు. ప్రభుత్వం ప్రజా పెట్టుబడులను పెంచాలి, లీకేజీలను అరికట్టాలి, నీటి నాణ్యతను పర్యవేక్షించాలి, గ్రామపంచాయతీలకు తగిన నిధులు అందించాలి. ప్రజల భాగస్వామ్యం అంటే బాధ్యతను, జవాబుదారీతనాన్ని పంచుకోవడం కావాలి తప్ప, ప్రభుత్వ ఖర్చులను గ్రామీణ ప్రజలపైకి నెట్టడం కాకూడదు.ప్రజలకు అందుబాటులో ఉన్న తాగునీటి హక్కుకు భంగం కలిగించే విధంగా జీవో ఎంఎస్ నంబర్ 160ను అమలు చేసే ప్రతిపాదనలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పునఃపరిశీలించాలి. ప్రజారోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలి. బలహీన వర్గాలకు రక్షణ కల్పించాలి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్కరూ సురక్షిత తాగునీటికి దూరం కాకుండా చూడాలి. నీరు డబ్బున్నవారు కొనుక్కునే విలాస వస్తువు కాదు. అది జీవనానికి, ఆరోగ్యానికి, మానవ గౌరవానికి పునాది. తాగునీటి విధానం విజయాన్ని అది ఎంత ఆదాయం సమకూర్చిందనే దానితో కాకుండా, ప్రతి కుటుంబానికి ఆర్థిక భారం లేకుండా సురక్షిత నీరు అందించగలిగిందా లేదా అన్నదానితో కొలవాలి.

డా.యం.సురేష్ బాబు,
అధ్యక్షులు, నిర్వాసితుల సంక్షేమ సంఘం

మహిళల్లో రక్తహీనత

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం దేశంలో 15-49 మధ్య వయస్సు ఉన్న మహిళల్లో సుమారు 57 శాతం మంది రక్తహీనత (ఎనీమియా)తో బాధపడుతున్నారు. వీరిలో 52.2 శాతం మంది గర్భిణీలు ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఐరన్ లోపం ఎక్కువగా ఉండటం, రుతుక్రమంలో అధిక రక్తస్రావం జరగడం, పోషకాహార లోపం వంటి పలు కారణాల వలన మహిళల్లో రక్తహీనత ఎక్కువగా ఉంటుంది. రాత్రి పగలు ఇంటి పనులతో సతమతం అవుతున్న మహిళలు, చదువుకునే బాలికలు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న మహిళలు తరచూ అలసటకు గురవతూ కొన్ని సందర్భాల్లో కళ్ళు తిరిగి పడిపోవడం, ఊపిరి పీల్చుకోవడం కష్టతరంగా ఉండటం వంటివి సంభవించడానికి ప్రధాన కారణం ఐరన్ లోపం, రక్తహీనత. మహిళలు ముఖ్యంగా ఆకుకూరలు, పండ్లు, గుడ్లు, పాలు, వైద్యుని సలహా మేరకు మందులు, మొలకెత్తిన గింజలు, విటమిన్ సి, తగినంత మాంసాహారం, పప్పుదినుసులు తీసుకోవాలి. పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి. గర్భిణీలు పోషకాహారంతోపాటు శారీరక మానసిక ప్రశాంతత కోసం ప్రయత్నం చేయాలి. పోషకాహారం ద్వారానే రక్తహీనత అరికట్టవచ్చనే వాస్తవాన్ని మరువరాదు. ముఖ్యంగా రుతుక్రమం సందర్భంగా వచ్చే సమస్యల పరిష్కారం కోసం, గర్భిణీలు తమ ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం గైనకాలజిస్ట్ ను సంప్రదించడం మంచిది. సమీప అంగన్వాడీ కార్యకర్తలను, ఆశా వర్కర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారిని సంప్రదించి సమస్యలు పరిష్కారం చేసుకోవాలి.



అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించాలి జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ దేవసేన

ఖమ్మం, అక్టోబర్ 28 నిర్భయవార్త. అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే



ప్రధాన లక్ష్యమని జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. శ్రీ దేవసేన తెలిపారు. బుధవారం కూసుమంచి ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి ఎలక్టోరల్ రోల్‌పై ఈఆర్ఓలతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా దేవసేన మాట్లాడుతూ, ఓటరు జాబితా రూపకల్పనలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, ఫారం 6, 6ఏ, 7, 8 దరఖాస్తులను పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. బీఎల్ఓలు ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలని, ద్వంద్వ ఓటరు నమోదులను గుర్తించి, యువ ఓటర్ల నమోదుతో పాటు ఓటర్ల ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం 10,85,927 మంది ఓటర్లు ఉన్నారని, ఎపిక్ కార్డుల కవరేజ్ 99.99 శాతానికి చేరిందని తెలిపారు. ఓటరు జాబితా సవరణకు సంబంధించి మొత్తం 4,172 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిష్కారానికి చర్యలు వేగవంతం చేసినట్లు వెల్లడించారు.సమావేశంలో అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలి

ఆర్లియా క్లినిక్ ప్రారంభోత్సవంలో శేరి సతీష్ రెడ్డి



కూకట్‌పల్లి అక్టోబర్ 28 నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఆర్లియా క్లినిక్ అండ్ ఫార్మసీని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి బుధవారం ఘనంగా ప్రారంభించారు. కాలనీలోని టెంపుల్ బస్‌స్టాప్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్లినిక్‌ను డాక్టర్ రాంబాబు ఆహ్వానం మేరకు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఎంతో అవసరమని అన్నారు. వైద్య రంగంలో సేవా దృక్పథంతో ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. నూతనంగా ప్రారంభమైన ఆర్లియా క్లినిక్ అండ్ ఫార్మసీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ మంచి పేరు ప్రతిష్ఠలు సంపాదించాలని ఆకాంక్షించారు. డాక్టర్ రాంబాబుకు ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కోఆర్డినేటర్ మేకల మైకేల్, ఉమ్మడి కేపీహెచ్‌బీ డివిజన్ మాజీ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, కొమ్ము బాబు, శ్రీధర్ చారి, గిరి నాయుడు, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు కళ్యాణ్, వసంతనగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా, నాగబాబు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు పాల్గొన్నారు.

ఏఐయుకేఎస్ ఆధ్వర్యంలో సమస్యలపై వినతి



కారేపల్లి అక్టోబర్ 28 నిర్భయవార్త రిపోర్టర్. తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు ఎండిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే కరువు సహాయక చర్యలు చేపట్టాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. కారేపల్లి మండలంలో నెలకొన్న దుర్భిక్ష పరిస్థితులపై అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి కోలేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ... కేవలం కరువు మండలాలుగా ప్రకటించి చేతులు దులుపుకుంటే సరిపోదని, క్షేత్రస్థాయిలో రైతులను, ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణమే యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజల ఆకలి కేకలను నివారించేందుకు రేషన్ షాపుల ద్వారా ఉచితంగా 14 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలి. వర్షాభావం వల్ల పంటలు వేయని భూములకు ఎకరానికి ?30,000/- పరిహారం అందించాలి. ఎండిపోయిన వాణిజ్య పంటలకు ఎకరానికి ?50,000/- నష్టపరిహారం చెల్లించాలి. బావుల కింద ఉన్న కొద్దిపాటి పంటలనైనా కాపాడుకోవడానికి ఎటువంటి కోతలు లేకుండా వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి. అందుబాటులో ఉన్న నీటి వనరులను తక్షణమే రైతాంగానికి మళ్లించి పంటలను కాపాడాలి.ఈ ధర్నా కార్యక్రమంలో జూ×(మీ) మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ, అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం డివిజన్ కార్యదర్శి గుగ్గులోతు తేజ నాయక్, పార్టీ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, మండల నాయకులు పులకాని సత్తిరెడ్డి, రాకేష్, సక్రు, రంగయ్య, శ్రీను, అనసూయ సరోజిని తదితరులు పాల్గొన్నారు.

అర్నబ్ తుఫాన్ వర్షంలోనూ ఆగని ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల పోరాటం!

16వ రోజుకు చేరిన నిరవధిక సమ్మెకు మాజీ ఎమ్మెల్యే డా. బి. చంద్రావతి సంఘీభావం



ఖమ్మం, అక్టోబర్ 28 నిర్భయవార్త. అర్నబ్ తుఫాన్ ప్రభావంతో భారీ వర్షం కురుస్తున్నప్పటికీ, తమ న్యాయమైన హక్కుల సాధన కోసం ఎన్‌హెచ్‌ఎం (జాతీయ ఆరోగ్య మిషన్) ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె ఆగడం లేదు. ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం తదితర డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సమ్మె బుధవారం నాటికి 16వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఖమ్మంలో సమ్మె శిబిరాన్ని సందర్శించిన వైరా మాజీ ఎమ్మెల్యే డా. బి. చంద్రావతి ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిరంతరం శ్రమిస్తున్న ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని కోరారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉద్యోగులు తమ హక్కుల కోసం పోరాటం కొనసాగించడం వారి సమస్యల తీవ్రతకు నిదర్శనమన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి.. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డా. చంద్రావతి డిమాండ్ చేశారు. మహిళా ఉద్యోగులకు 180 రోజుల పాటు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని కోరారు. ప్రజలకు వైద్య సేవలు అందించే ఉద్యోగుల సంక్షేమాన్ని విస్మరించడం తగదని, వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని సూచించారు.

సీఎం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి స్పందించాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెంటనే స్పందించి ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులతో చర్చలు జరపాలని డా. చంద్రావతి కోరారు. ఉద్యోగుల సమస్యలపై స్పష్టమైన నిర్ణయం తీసుకొని, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు నిరంతరం సేవలందించే ఉద్యోగుల హక్కులను ప్రభుత్వం కూడా కాపాడాలని ఆమె పేర్కొన్నారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం లభించే వరకు వారి పోరాటానికి మద్దతు ఉంటుందని తెలిపారు.

ఐఎఫ్‌డబ్ల్యూజే 76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా

వేడుకల్లో పాల్గొన్న కూకట్‌పల్లి టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య



కూకట్‌పల్లి, అక్టోబర్ 28 నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) 76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని సూరారం అంబేద్కర్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఉదయం 10 గంటలకు జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి, సీనియర్ జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. ఈ వేడుకలకు ఐఎఫ్‌డబ్ల్యూజే రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, కూకట్‌పల్లి టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, ప్రధాన కార్యదర్శి నాగుల అంజిబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎర్ర యాకయ్య మాట్లాడుతూ 1950 అక్టోబర్ 28న న్యూఢిల్లీలో స్థాపించబడిన ఐఎఫ్‌డబ్ల్యూజే జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న సంస్థగా గుర్తింపు పొందిందన్నారు. జర్నలిస్టులకు న్యాయమైన వేతనాలు, ఉద్యోగ భద్రత, మెరుగైన పని పరిస్థితులు కల్పించడంతో పాటు వారి వృత్తిపరమైన హక్కుల సాధనకు సంస్థ అనేక ఉద్యమాలు చేపట్టిందని తెలిపారు.దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ సంస్థ వేతన సవరణలు, పని గంటల నియంత్రణ, సేవా పరిస్థితుల మెరుగుదల వంటి అంశాల్లో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ప్రెస్ కమిషన్ల ఏర్పాటు, వేతన బోర్డులు, ప్రెస్ కౌన్సిల్ వంటి వ్యవస్థల ద్వారా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిందన్నారు. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛాయుత పాత్రికేయ రంగం ప్రాధాన్యతను కాపాడటంలో ఐఎఫ్‌డబ్ల్యూజే పాత్ర విశేషమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీద అశోక్, చైతన్య రెడ్డి, కార్యవర్గ సభ్యులు సుజాత, ఉజ్వల రెడ్డి, శివ, విష్ణుమూర్తి, పి. సురేష్, రాజ్‌కుమార్ యాదవ్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



ఖమ్మం అక్టోబర్ 28 నిర్భయవార్త రిపోర్టర్. ఖమ్మం జిల్లా, కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో పొంగులేటి జన్మదినం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పి ఎన్ ఎన్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, తదితరులు పాల్గొని భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని ఆనందోత్సాహాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ మాట ఇస్తే తప్పకుండా ఆరు నూరైనా పిలిస్తే ఎక్కడ ఉన్నా నేనున్నానంటూ వచ్చే మంచి మనసున్న పొంగులేటి శీనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కీలకంగా ఉంటూ పేద ప్రజల సంక్షేమం కోసం ఇందిరమ్మ ఇండ్లు, రైతుల కోసం భూభారతి లాంటి ఎన్నో వినూత్న పథకాలు తీసుకొచ్చి అమలు చేస్తున్న ఘనత వారికే దక్కిందని, పదిమంది బాగుకోసం తపనపడే మంచి హృదయం గల వ్యక్తి నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని, ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు మల్లి బాబు యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పొంగులేటి అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పొంగులేటికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధనియాకుల మాధవరావు, కొమ్మినేని శ్రీనివాసరావు, ఉప్పు గండ్ల వీరభద్రం, శీలం పుల్లయ్య, గుగులోతు రవి, చల్ల మల్లయ్య, బండి ఉపేందర్ మొగిలి శ్రీను, జక్కంపూడి వెంకటేశ్వర్లు,బాదావత్ నాగరాజు పల్లపు ప్రతాప్,పాటిబండ్ల ప్రసాద్,అయితన బోయిన విఠల్ రావు, బానోత్ లక్ష్మ, దేరంగుల తిరపయ్య, తురక బిక్షం దేరంగుల రామారావు, ఎస్ కే సొందు, పగిడిపల్లి రాములు, మరియు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

కళ్ళు దుకాణాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు...

కల్తీ కళ్ళు విక్రయిస్తే కఠిన చర్యలు.. మెదక్ ఎక్సైజ్ సీఐ వెంకటేశం..



నారాయణ్ ఖేడ్ నిర్భయవార్త ప్రతినిధి : నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలలో కళ్ళు దుకాణాలపై మెదక్ ఎక్సైజ్ సిఐ వెంకటేశం ఆధ్వర్యంలో అధికారులు బుధవారం ఆకస్మికంగా తనిఖీలు చేసి విస్తృత దాడులు చేశారు.పెద్దశంకరంపేట మండల పరిధిలోని కోలపల్లి,మాచ్చట్ పల్లి,బూరుగుపల్లి, మక్త లక్ష్మాపూర్,గ్రామాలలోని కల్లు దుకాణాలలో ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎక్సైజ్ అధికారులు డిటిఎఫ్ మెదక్ టీం సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. కాగా జాతీయ రహదారి 161 పై పలు వాహనాలను పరిశీలించారు.. అనుమతులు లేకుండా నడుపుతున్న కొలపల్లి కల్లు దుకాణం పై కేసు నమోదు చేసి వ్యక్తిని అరెస్టు చేసి 100 లీటర్ల కల్లును ధ్వంసం చేయడంతో పాటు శాంపిళ్లను సేకరించారు. బూరుగుపల్లి గ్రామంలో లైసెన్స్ దుకాణం నుండి శాంపిల్లు సేకరించారు.. నిబంధనలకు విరుద్ధంగా కళ్ళు దుకాణాలు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ వెంకటేశం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ట్రైన్ ఏ ఈ ఎస్ సతీష్ కుమార్.. డి టి ఎఫ్ సి ఐ గోపాల్ ఎక్సైజ్ సిబ్బంది. అధికారులు పాల్గొన్నారు..

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

ఆర్డీవోను కలిసిన కాంగ్రెస్ నేతలు..
రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పట్టా సమస్యలపై వినతి



జవహర్‌నగర్ అక్టోబర్ 28 నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర రెవెన్యూ డివిజన్ పరిధిలోని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నెలకొన్న పలు సమస్యలపై కాంగ్రెస్ నేతలు కీసర రెవెన్యూ డివిజనల్ అధికారిని కలిసి చర్చించారు. మాజీ మేయర్, జవహర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతగాని శాంతి--కోటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. జవహర్‌నగర్‌లోని పలు కాలనీల్లో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలతో పాటు పెండింగ్‌లో ఉన్న పట్టా సమస్యలు, ఇతర రెవెన్యూ సంబంధిత అంశాలను ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమస్వయం చేసి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో సానుకూలంగా స్పందించి, సమస్యలను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్, నాయకులు పల్లె సత్యం, వంశరాజు, ఓడుపు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులు లేని సమాజం చీకటిమయం

-రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తం
-ఘనంగా ఐఎఫ్ డబ్ల్యూజే 76 వ వ్యవస్థాపక వేడుకలు



హైదరాబనిర్భయవార్త ప్రతినిధి : **అక్టోబర్ 28:** మనిషి కి ప్రాణవాయువు ఎలాగో... సమాజానికి జర్నలిజం, జర్నలిస్టులు కూడా అలాగే అని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం అన్నారు. సూర్యుడు లేని సమాజం ఏ విధంగా ఉంటుందో జర్నలిస్టులు లేని సమాజం కూడా అదే విధంగా ఉంటుందని అన్నారు. జర్నలిస్టులు సమాజానికి దిశా నిర్దేశం చేసే వారని, అటువంటి జర్నలిస్టులు నేడు అత్యంత దయనీయమైన స్థితిలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్ లోని చిక్కడపల్లి లో గల త్యాగరాయ గాన సభలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) 76వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పలువురు సీనియర్ పాత్రికేయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పురుషోత్తం మాట్లాడుతూ,పాత్రికేయులు నమాజానికి వెలుతురులాంటి వారని, పాత్రికేయులే లేకపోతే నమాజం చీకటిమయమవుతుందని అన్నారు.ఒకప్పుడు పత్రికలు, పాత్రికేయులంటే సమాజానికి, ప్రభుత్వాలకు దిశా నిర్దేశం చేసే స్థాయిలో ఉండేదని, కానీ ప్రస్తుతం రాజకీయ నాయకులు, పాలకులు జర్నలిస్టులను పావులుగా వాడుకుంటున్నారే తప్ప జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయమై చాలా నిర్లక్ష్యం చేశాయని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం సుముఖంగా ఉన్నారని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తనవంతు బాధ్యతగా అన్ని విధాలుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని న్నారు. మీడియా సంస్థలు, విద్యా, వైద్య సంస్థలు చదువుకున్న వారి చేతిలో లేవని, కేవలం పెట్టుబడిదారుల చేతుల్లో మాత్రమే ఉన్నాయని, అందుకే సమాజంలో ఇటు పత్రికలకు అటు జర్నలిస్టులకు విలువలు లేకుండా పోయాయని విమర్శించారు. గతంలో పత్రికలు నిజాలు మాత్రమే రాసేవని, పత్రికలో అగ్గిపెట్టెంత వార్త వస్తే ఎంతో స్పందన వచ్చేదని, ప్రస్తుతం నిజాలు రాసే పత్రికలు కరువయ్యాయని అన్నారు. సమాజం కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టులకు సంక్షేమ ప్రయోజనాలు సమకూర్చకపోవడం దారుణమని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్క రంగానికి ఏదో ఒక లబ్ధి చేకూరుస్తున్న ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరించడం చాలా బాధాకరమని అన్నారు. నిరంతరం ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించడంలో ముందున్న జర్నలిస్టులు తమ సమస్యలను తాము పరిష్కరించుకోవడంలో విఫలమవుతున్నారని అన్నారు. జర్నలిస్టులకు భూముల్లేవు, జాగలు లేవు, హెల్త్ కార్డులు లేవు, సంక్షేమ పథకాలు లేవని అన్నారు. ప్రతి ఒక్క జర్నలిస్టు సంఘటితంగా తమ యూనియన్ల హయాంలో ఉద్యమించి హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ గా తనకు జర్నలిస్టుల తో విడదీయరాని అనుబంధం ఉందని, తెలంగాణ ఉద్యమ సమయంలో సైతం జర్నలిస్టులతో కలిసి పోరాడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని, అందుకే జర్నలిస్టుల కష్ట సుఖాలు తనకు తెలుసని ప్రొఫెసర్ పురుషోత్తం అన్నారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 76వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సీనియర్ పాత్రికేయులను నన్మానించడం అభినందనీయమని, ఇది సమాజంలో మంచి సాంప్రదాయమని అన్నారు. సమాజానికి విశిష్ట సేవలందించిన సీనియర్ పాత్రికేయులను మర్చిపోకుండా గౌరవించుకోవాలని, ఈ సాంప్రదాయం ఇకముందు కూడా ఇలాగే కొనసాగాలని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ, దేశంలో జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక మొదటి యూనియన్ ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం అని అన్నారు. జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం సాధన కై దేశవ్యాప్తంగా పోరాడుతుందని, అదేవిధంగా రిటైర్డ్ పాత్రికేయుల కోసం జాతీయ పెన్షన్ పథకం,జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు కోసం ఉద్యమిస్తుందని అన్నారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంఘానికి అనుబంధంగా ఉన్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బలోపేతమై త్వరలో జర్నలిస్టుల సమస్యలపై కార్యాచరణ ప్రకటిస్తుందని మామిడి సోమయ్య వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు టి. ఉడయవర్లు, నందిరాజు రాధాకృష్ణ, అద్దంకి శ్రీరామ కుమార్, సిబి లక్ష్మి, యర్రమిల్లి రామారావు తదితరులను ఘనంగా నన్మానించి మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ కుంచం శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవి కుమార్, కో- కన్వీనర్లు శ్రీనివాస్ గౌడ్, ఎం. రవికుమార్, రాష్ట్ర నాయకులు పి.ఆనందం, కె.పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లి లో మంత్రి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు అభిమానులు



కారేపల్లి అక్టోబర్ 28 నిర్భయ వార్త రిపోర్టర్. తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరింత సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ప్రజలకు సేవ చేసే అవకాశం మరింత విస్తృతంగా లభించాలని, ఆయన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకున్నారు.ప్రజల ఆశయాలను నెరవేరుస్తూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మంత్రి మరిన్ని విజయాలు సాధించాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మనోహరాబాద్ లో ఘనంగా రక్తదాన శిబిరం

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నిర్వహణ



మనోహరాబాద్,నిర్భయవార్త ప్రతినిధి :**అక్టోబర్ 28:** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మెదక్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మనోహరాబాద్ మండలంలోని శుభం గార్డెన్స్‌లో మంగళవారం రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, ఎస్సైలు పాల్గొని రక్తదాన కార్యక్రమాన్ని ప్రోత్సహించారు. మనోహరాబాద్ మండలానికి చెందిన పలువురు రాజకీయ ప్రముఖులు సైతం శిబిరానికి హాజరయ్యారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సకాలంలో రక్తాన్ని అందించడంతో పాటు తలసేమియా బాధితులకు రక్తం అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఒకరు చేసే రక్తదానం మరొకరి ప్రాణాలను కాపాడే అవకాశం కల్పిస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి రక్తదానానికి ముందుకు రావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

పట్టభద్రుల ఓటు నమోదు కు నవంబర్ 6 వరకు దరఖాస్తులకు అవకాశం

సింగరేణి తహశీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు.



కారేపల్లి, అక్టోబర్ 28 నిర్భయవార్త:పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించు కునేందుకు మండల పరిధిలోని అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని తహశీల్దార్ వెంకటేశ్వర్లు సూచించారు. వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి ఓటరు నమోదుకు 2026 నవంబర్ 6 చివరి తేదీ అని తెలిపారు. 2023 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పూర్తి చేసినవారు అర్హులు ఎన్నికల నిబంధనల ప్రకారం 2026 నవంబర్ 1 నాటికి కనీసం మూడేళ్ల ముందు డిగ్రీ లేదా గుర్తింపు పొందిన తత్సమాన అర్హత పూర్తి చేసి, సంబంధిత నియోజకవర్గంలో సాధారణ నివాసిగా ఉన్నవారు పట్టభద్రుల ఓటు నమోదుకు అర్హులు. అర్హులు ఫారం-18 ద్వారా ఆన్‌లైన్‌లో లేదా సంబంధిత ఎన్నికల అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవచ్చు. గతంలో పట్టభద్రుల ఓటరుగా నమోదైన వారు కూడా ప్రస్తుత ప్రక్రియలో మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అర్హులైన పట్టభద్రులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా అవసరమైన విద్యార్హత ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

మెగా హెల్త్ క్యాంప్ కు చక్కని స్పందన..



నారాయణఖేడ్ నిర్భయవార్త ప్రతినిధి :నారాయణఖేడ్ నియోజవర్గం కంగ్టి మండల కేంద్రంలో బాలాజీ అనురాధ ఆసుపత్రి సౌజన్యంతో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టియూడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ ను సంగారెడ్డి జిల్లా బీసీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. కాగా మెగా హెల్త్ క్యాంపుకు భారీ స్పందన లభించిందని టియుడబ్ల్యూజే ఐజేయు నియోజవర్గ అధ్యక్షుడు సత్యం, ప్రధాన కార్యదర్శి భూమయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంగ్టి మండల కేంద్రంలో నిర్వహించిన హెల్త్ క్యాంప్ కు ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందన్నారు.దాదాపు 200 పైగా రోగులు చికిత్స చేసుకున్నారని,గుండె సంబంధిత ఇతర రకాల వ్యాధులున్న వారికి ఈసీజీ నిర్వహించి. సలహాలు సూచనలు,ఉచిత మందులు అందజేస్తున్నారు. మారుమూల ప్రాంతంలో ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు.భవిష్యత్తులో ప్రజలకు చేరువయ్యే కార్యక్రమలు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా టీయూడబ్ల్యూజే యూనియన్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు సయ్యద్ ఆసిఫ్,ఉపాధ్యక్షుడు వెంకటేశం,నియోజవర్గ ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి,జావిద్,ఉపాధ్యక్షులు రాజు,రామ్ రెడ్డి,రమేష్ గౌడ్,బిరాదర్ సంగప్ప. నిసార్ .జాయింట్ సెక్రటరీ,జైపాల్ రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రెటరీ వీర రెడ్డి, మండల జర్నలిస్టు, ప్రజలు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీగణేష్



సికింద్రాబాద్ నిర్భయవార్త ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి గౌరవ శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారిని సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీగణేష్ గారు బుధవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ గారు మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కలకాలం జీవించాలని ఆకాంక్షించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యేలా కృషి చేస్తూ, రాష్ట్ర అభివృద్ధిలో మరింత కీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. భగవంతుడు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు, మనశ్శాంతి, మరింత శక్తిసామర్థ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే శ్రీగణేష్ గారు తెలిపారు.

జాతీయ కథల పోటీలో హవేలి ఘనపూర్ విద్యార్థుల ప్రతిభ

జాతీయస్థాయిలో ఎంపికైన ఇద్దరు విద్యార్థుల కథలు



నిర్భయవార్త ప్రతినిధి : **మెదక్ టౌన్ :-** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలచెలిమి మాసపత్రిక నిర్వహించిన జాతీయ బాలల కథల పోటీ--2026లో మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు మధుప్రియ రాసిన 'పాటల ఉపాయం', నవదీప్ రాసిన 'సహాయం' కథలు జాతీయస్థాయిలో ఎంపికయ్యాయి. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ పోటీలో మొత్తం 63 కథలు ఎంపిక కాగా, వాటిలో ఈ పాఠశాల విద్యార్థులు రాసిన రెండు కథలకు చోటు దక్కడం విశేషం. ఈ సందర్భంగా మెదక్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ (ఏసీజీఈ) ఆడేపు కరుణాకర్ విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. రాష్ట్ర, జాతీయస్థాయి కథల పోటీల్లో పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరుస్తూ బహుమతులకు ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తూ వారిని ప్రోత్సహిస్తున్న బాలచెలిమి సంపాదకులు మణికొండ వేదకుమార్‌తో పాటు తెలుగు ఉపాధ్యాయులు ఉండ్రాళ్ల రాజేశం, నల్ల అశోక్, ఎల్లమ్మలను అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

విద్యార్థులు లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలి

వ్యక్తిత్వ వికాస నిపుణులు బెజగం కిషోర్ కుమార్



నిర్భయవార్త ప్రతినిధి :**మెదక్ టౌన్ :-** విద్యార్థులు చిన్ననాటి నుంచే జీవిత లక్ష్యాలను నిర్దేశించుకుని, ప్రణాళికాబద్ధంగా చదువుతూ క్రమశిక్షణతో ముందుకు సాగాలని ప్రముఖ మానసిక, వ్యక్తిత్వ వికాస నిపుణులు బెజగం కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం హవేలీ ఘనపూర్ మండల పరిధిలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూచన్‌పల్లిలో ప్రధానోపాధ్యాయులు నాచారం మధు మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యక్తిత్వ వికాస తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ.. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే లక్ష్య సాధనపై తపన, పట్టుదల, క్రమశిక్షణ ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఉండాలని, సమస్యలు ఎదురైనప్పుడు కుంగిపోకుండా ధైర్యంగా వాటిని అధిగమించాలని సూచించారు. ప్రతి విద్యార్థిలోనూ ఏదో ఒక ప్రత్యేక నైపుణ్యం ఉంటుందని, దానిని గుర్తించి అభివృద్ధి చేసుకుంటూ తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాచారం మధు మోహన్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ప్రేరణ, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఇలాంటి తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు ప్రతి సమస్యను సవాలుగా స్వీకరించి, దానిని అధిగమించే వరకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. పాఠశాల దశ నుంచే సమయపాలన, క్రమశిక్షణ అలవర్చుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు.ఈకార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శివరాజ్, పంతంగి శ్రీనివాస్, ఎల్. మల్లారెడ్డి, రాజేందర్ రెడ్డి, సందీప్ కృష్ణ, ఎల్లం, వినోద్, శశికుమార్, సంతోషి కుమారి, గంగమణి, రాజు, శశికుమార్ రెడ్డి, కొండల్ రెడ్డి, చక్రపాణి, కృష్ణవేణి, త్యార్లా శ్రీనివాస్, విమల, రుక్మిణి, శృతి, గంగాధర్ తదితరులతో పాటు ఎంఆర్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

16వ రోజు ధర్నాలో భాగంగా మెదక్‌లో భారీ ర్యాలీ.
వేతనాలు పెంచాలి.. ఉద్యోగ భద్రత కల్పించాలి డాక్టర్ ప్రియాంక రెడ్డి



నిర్భయవార్త ప్రతినిధి :**మెదక్ టౌన్ :-**ఎన్‌హెచ్‌ఎం పరిధిలో ఏళ్ల తరబడి సేవలందిస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించి, ఉద్యోగ భద్రత కల్పించాలని ఉద్యోగ సంఘం అధ్యక్షురాలు డాక్టర్ ప్రియాంక రెడ్డి డిమాండ్ చేశారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన ఆందోళన బుధవారం 16వ రోజుకు చేరింది. ఇందులో భాగంగా మెదక్ పట్టణంలోని పాత బస్టాండ్ నుంచి న్యూ బస్టాండ్ వరకు ఉద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు వేతనాలు పెంచడంతో పాటు ఇంక్రిమెంట్లు, పీఆర్సీ బకాయిలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలు చెల్లించాలని డాక్టర్ ప్రియాంక రెడ్డి కోరారు. ఉద్యోగులకు ఆరోగ్య బీమా, ప్రమాద బీమా సదుపాయాలు కల్పించాలని, ప్రసూతి సెలవులతో పాటు ఇతర సెలవుల ప్రయోజనాలు వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి తగిన పరిష్కారం చూపాలన్నారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలను చేరువ చేయడంలో ఉద్యోగుల సేవలు ఎంతో ముఖ్యమని తెలిపారు. ఆరోగ్య రంగంలో నిరంతరం సేవలందిస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి, వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగ సంఘం జనరల్ సెక్రటరీ డీడీఎం శ్రీలత, వర్కింగ్ ప్రెసిడెంట్ మజీదా బేగం, ట్రెజరర్ కోట, వైస్ ప్రెసిడెంట్,జాయింట్ సెక్రటరీ దుర్గారాజ్ గౌడ్,బీఎంఈ నవీన్, డీఈఓ విజయతతో పాటు పలువురు ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

గురునానక్ మందిర్ కమాన్ ల నిర్మాణానికి భూమిపూజ చేసిన జగ్గారెడ్డి



సదాశివపేట నిర్భయవార్త ప్రతినిధి :సంగారెడ్డి జిల్లాలో పట్టణం లోని గురునానక్ మందిర్‌ను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేసిన జగ్గారెడ్డిగత గురునానక్ జయంతి సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు సంగారెడ్డి పట్టణంలోని బ్రాహ్మణవాడలో రెండు కమాన్ల నిర్మాణానికి జగ్గారెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. గురునానక్ మందిర్‌కు వెళ్లే ప్రవేశ మార్గంలో ఒకటి, మందిర్‌కు సమీపంలోని భవాని మందిర్ రోడ్డులో మరొక కమాన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారుఅంతకుముందు గురునానక్ మందిర్‌ను సందర్శించిన జగ్గారెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర్ ప్రతినిధులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వాటిని త్వరలో పరిష్కరిస్తానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు మందిర్ ప్రాంగణంలో రావిచెట్టు కింద ఉన్న నాగదేవత ఆలయాన్ని అభివృద్ధి చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్‌కు జగ్గారెడ్డి సూచించారు. ప్రస్తుతం ఉన్న విగ్రహాలను యథాస్థానంలోనే ఉంచి అభివృద్ధి పనులు చేపట్టాలని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో సిక్కు ప్రముఖులు డాక్టర్ సర్దార్ సురేందర్ గోపి సింగ్, సర్దార్ తేజేందర్ సింగ్, సర్దార్ స్వరణ్ సింగ్, సర్దార్ సత్‌పాల్ సింగ్, డాక్టర్ సర్దార్ భరత్ సింగ్, సిక్కు గురువు గురుదేవ్ సింగ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్, నాయకులు బొంగుల రవి, కూన సంతోష్ మహేష్ ముదిరాజ్ శ్రీహరి సుదీప్ నరేన్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు



నారాయణ్ ఖేడ్ నిర్భయవార్త ప్రతినిధి :నారాయణఖేడ్ నియోజకవర్గ నాగల్ గిద్ద మండలం ఎర్ర బొగూడ గ్రామపంచాయతీ చెందిన ఎస్సీ సెల్ అధ్యక్షులు స్వామి దాస్ ఇటీవల నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం బుధవారం నిర్వహించగా ఇట్టి కార్యక్రమంలో సంగారెడ్డి డీసీసీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి సొంత ఇంటి కల సహకారం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో మండలశీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజు సర్పంచ్,కౌన్సిలర్ రాజు ముదిరాజ్, జైరాజ్. కృష్ణ. అమృత్. నర్సింలు. అర్జున్,లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఇసోజిపేట లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



సంగారెడ్డి జిల్లా నిర్భయవార్త ప్రతినిధి :పుల్కల్ మండలం ఇసోజిపేట గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ విజేందర్ రెడ్డి ఉపసర్పంచ్ రవికుమార్లు ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు ఇబ్బందులు ఎదుర్కోకుండా, వారికి అందుబాటులో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రైతులు తమ పంటలను దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని, ధాన్యం విక్రయాల సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని వారు సూచించారు. రైతులకు మద్దతుగా నిలుస్తూ, వారి పంటలకు గిట్టుబాటు ధర లభించేలా కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగాలని. ప్రజలు దళారులను నమ్మి మోసపోవధ నీ తెలిపారుఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షుడు మున్నూరు మాణిక్యం ఉపాధ్యక్షులు గణపతి అన్ని పార్టీల నాయకులు ఏపీఎం చంద్రశేఖర్ సిసి లక్ష్మి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

జనాభా గణనకు పటిష్ఠ ప్రణాళిక

గణన బ్లాకుల గుర్తింపుపై అధికారులకు శిక్షణ అదనపు కలెక్టర్ నగేష్.



నిర్భయవార్త ప్రతినిధి :**మెదక్,టౌన్ :-** జనాభా గణన--2027ను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు ముందస్తు ప్రణాళికతో సిద్ధం కావాలని అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. జనాభా గణన రెండో దశ నిర్వహణలో భాగంగా బుధవారం మెదక్‌లోని ఐడీఓసీ కార్యాలయంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ ప్రారంభించారు.అక్టోబరు 28, 29 తేదీల్లో నిర్వహించే ఈ శిక్షణలో జిల్లా అధికారులు, చార్జ్ అధికారులు, అదనపు చార్జ్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..జనాభా గణనలో గణన బ్లాకులు, ఉప గణన బ్లాకుల ఏర్పాటు అత్యంత కీలకమని తెలిపారు. గణనకు సంబంధించిన విధివిధానాలు, అధికారుల బాధ్యతలు, గణాంకాల సేకరణ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జనగణనను నిర్దేశిత నిబంధనల ప్రకారం పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.హైదరాబాద్ నుంచి వచ్చిన జనగణన శాఖ అధికారులు మార్గదూడి ఉష, చించెట్టి మోనిక రెండు రోజులపాటు అధికారులకు శిక్షణ అందించనున్నారు. క్షేత్రస్థాయిలో గణన ప్రక్రియ సజావుగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలను ఈ శిక్షణలో వివరించనున్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు 1,600 కి.మీ. పాదయాత్ర

ఇరుముడులు కట్టుకుని బయలుదేరిన మెదక్ అయ్యప్ప స్వాములు



నిర్భయవార్త ప్రతినిధి : **మెదక్ టౌన్ :-** అయ్యప్ప స్వాముల దీక్షలో భాగంగా మెదక్ పట్టణానికి చెందిన తొమ్మిది మంది స్వాములు శబరిమలకు పాదయాత్రగా బయలుదేరారు. పట్టణానికి చెందిన ఉప్పల శ్రీనివాస్, సంగమేశ్వర్, చందు, వర్షిత్, రమేష్, సాయి కృష్ణ, సురేష్, శివ, రాందీప్ అయ్యప్ప మాల ధరించి దీక్ష చేపట్టారు. బుధవారం అయ్యప్ప ఆలయంలో ఇరుముడులు కట్టుకుని స్వామివారిని ప్రార్థించిన అనంతరం పాదయాత్ర ప్రారంభించారు.ఆలయం నుంచి మాయా గార్డెన్స్ వరకు సాగిన పాదయాత్రకు మార్గమధ్యంలో పలువురు వ్యాపారులు ఘన స్వాగతం పలికారు. అయ్యప్ప నామస్మరణతో స్వాములు ముందుకు సాగారు. మెదక్ నుంచి శబరిమల వరకు సుమారు 1,600 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేయనున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, గురుస్వామి వైద్య రాజు, ఆలయ సేవకులు, ఆలయ కమిటీ బాధ్యులు గంగ లక్ష్మీపతి, వీర్ కుమార్, చక్రపాణి, పార్థినాథ్, కొండ శ్రీను, రాజన్, చిన్న రాజు, రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కీసర అభివృద్ధికి రూ.2.90 కోట్ల నిధులు

సుభాష్‌నగర్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



కీసర సర్కిల్ నిర్భయవార్త ప్రతినిధి :మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ కీసర డివిజన్ అభివృద్ధికి కాంగ్రెస్ నాయకుడు తోటకూర వజ్రేష్ యాదవ్ సహకారంతో ఇప్పటివరకు రూ.2.90 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు స్థానిక నాయకులు తెలిపారు. ఇందులో భాగంగా కీసర గ్రామంలోని సుభాష్‌నగర్ కాలనీలో రూ.28 లక్షలు, రూ.29 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పనులు చేపడుతున్నట్లు నాయకులు పేర్కొన్నారు. సీసీ రోడ్ల నిర్మాణంతో కాలనీవాసులకు రాకపోకల్లో ఇబ్బందులు తగ్గి మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రానుంది. ఈ కార్యక్రమంలో కీసర డివిజన్ అధ్యక్షురాలు రామిడి స్వప్న విజయరెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, కీసర డివిజన్ ప్రధాన కార్యదర్శి తటకం లక్ష్మణ్ శర్మ, కార్యదర్శి రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొరుగు ముత్యాలు, ఉపమతి శర్మ, జంగయ్య యాదవ్, మాజీ ఎంపీపీ సుజాత, పినింటి కృష్ణారెడ్డి, అన్వర్ పాషా, దొంతోజీ వెంకటేష్ చారి, రెడ్డబోయిన ప్రవీణ్, పోషబోయిన రాజు, ముద్దం మల్లేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, ఏలూరి శ్రీను, గుర్రం లక్ష్మారెడ్డి, హనుమంత్ రెడ్డి తదితరులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

చిన్న ఎల్కిచర్ల రహదారి నిర్మాణానికి టీఆర్వీ నాయకుల నిరాహార దీక్ష



మియాపూర్, అక్టోబర్ 28 నిర్భయవార్త ప్రతినిధి : శ్రీరంగాపూర్ చౌరస్తా నుంచి చిన్న ఎల్కిచర్ల గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్వీ) నాయకులు నిరాహార దీక్ష చేపట్టారు. పార్టీ వ్యవస్థాపకుడు తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు కొందుర్గు మండల అధ్యక్షుడు దర్గా వెంకటయ్య, షాద్ నగర్ నియోజకవర్గం అధ్యక్షుడు సంతోష్ ఆధ్వర్యంలో ఈ దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ.. శ్రీరంగాపూర్ నుంచి చిన్న ఎల్కిచర్లతో పాటు మరో ఐదు గ్రామాలకు వెళ్లే రహదారి శిథిలావస్థకు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చౌదరిగూడెం మండల అధ్యక్షుడు దొర్తల రాములు, యాదగిరి, యాదయ్య, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గణేష్ ముదిరాజ్



చౌటకూర్//నిర్భయవార్త ప్రతినిధి :**అక్టోబర్ 28** రైతులకు ధాన్యం విక్రాయాల్లో ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో భాగంగా చౌటకూర్ మండల పరిధిలోని వెండి కోల్ తాడు దాన్ పల్లి, ఉప్పరిగూడెం, పోసానిపల్లి బొమ్మరెడ్డి గూడెం గ్రామాల్లో 5 ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి మండల అధ్యక్షుడు గణేష్ ముదిరాజ్ ప్రారంభించారు వీటిలో ఒకటి డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నాలుగు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని రాత్రింబగలు కష్టపడి పండించిన పంట దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం కల్పించిన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర ను పొందాలని సూచించారు ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు 2,461 సాధారణ రకం ధాన్యానికి 2441 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు అదేవిధంగా ప్రభుత్వం గుర్తించిన ఏడు రకాల సన్నాలకు క్వింటాలుకు రూ 500 బోనస్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, సంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు నంది కంటి రామచంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ మౌలానా, యువత అధ్యక్షుడు కాశీనాథ్, ఉప సర్పంచ్ మహేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు మక్సుద్దలి సాజిద్ రమేష్ ఆలయ చైర్మన్ లక్ష్మణ్ సర్పంచ్ జైపాల్ నాయక్ శ్రీనివాస్ రెడ్డి అడివేశ మున్వర్ అలీ తదితరులు పాల్గొన్నారు

ఘనపూర్ గేట్, అంగడిపేటలో

తీన్మార్ మల్లన్నకు ఘన స్వాగతం

బీసీ రాజ్యాధికార యాత్రకు సంఘీభావం తెలిపిన గ్రామస్తులు, బీసీ సంఘాల నాయకులు



మియాపూర్, అక్టోబర్ 28 నిర్భయవార్త ప్రతినిధి : బీసీ రాజ్యాధికార యాత్రలో భాగంగా దేవరకొండ నియోజకవర్గంలోని ఘనపూర్ గేట్, అంగడిపేట ప్రాంతాలకు చేరుకున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు స్థానిక గ్రామస్తులు, బీసీ సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు మల్లన్నను కలిసి తమ సమస్యలను వివరించి, వినతిపత్రాలు అందజేశారు. ప్రజలతో మాట్లాడిన మల్లన్న వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళలు, యువకులు ఆయనతో సెల్ఫీలు దిగగా, పలువురు బీసీ సంఘాల ప్రతినిధులు, స్థానికులు బీసీ రాజ్యాధికార యాత్రకు సంఘీభావం ప్రకటించారు.

క్రీడాకారులకు అండగా ఎమ్మెల్యే జిఎంఆర్..

సొంత నిధులతో స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ..



పటాన్ చెరు,నిర్భయవార్త ప్రతినిధి : పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి క్రీడాకారుల పట్ల మరోమారు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. స్వతహాగా క్రీడాకారుడు అయిన ఎమ్మెల్యే జిఎంఆర్ క్రీడాకారుల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నారు. నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లో టోర్నమెంట్ ల నిర్వహణకు నిధులు అందిస్తూ క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో నవంబర్ 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా జరగనున్న 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయస్థాయి కుస్తీ పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న అండర్-17 బాల బాలికల జట్లకు ఎమ్మెల్యే జిఎంఆర్ సొంత నిధులతో కొనుగోలు చేసిన స్పోర్ట్స్ కిట్లను క్రీడాకారులకు అందజేశారు. బుధవారం సాయంత్రం పటాన్చెరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పటాన్చెరు కేంద్రంగా ఎస్జిఎఫ్ రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం జరిగిందని తెలిపారు. జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర జట్టుకు లక్ష 50 వేల రూపాయల సొంత నిధులతో స్పోర్ట్స్ కిట్స్, భోజన వసతి, ప్రయాణ ఖర్చులు అందించడం జరిగిందని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.జాతీయస్థాయిలో అద్భుతమైన ప్రదర్శనతో తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింపచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఎంఈఓ నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, శ్రీధర్ చారి, మాణిక్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రామ్మోహన్, షకీల్, దస్తగిరి, కోచ్ సంగ్రామ్, పిఈటి గౌసుద్దీన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించటమే లక్ష్యంగా పనిచేశాం

అధికార యంత్రాంగం, సిబ్బంది వేగంగా స్పందించారు

తుఫాన్ నష్టంపై కేంద్రానికి రేపు ప్రాథమిక నివేదిక

ఆర్టీజీఎస్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు

నిర్భయవార్త ప్రతినిధి :అమరావతి, అక్టోబరు 28: అర్నబ్ తుఫాను ప్రభావాన్ని ముందుగానే అంచనా వేస్తూ, మూడు రోజుల్లో ఏడు సమీక్షలు నిర్వహించి, అధికార యంత్రా ంగాన్ని అప్రమత్తం చేయడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించ గలిగామని ముఖ్యమంత్రి చంద్రబా బు తెలిపారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్ ద్వారా తుఫాను గమ నాన్ని నిరంతరం పర్య వేక్షించడంతో పాటు, జిల్లా కలెక్టర్లు, క్షేత్ర స్థా యి అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించామని చెప్పారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు ప్రభు త్వం విశ్రాంతి తీసుకోదని స్పష్టం చేశారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్ నుంచి నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్య మంత్రి మాట్లాడుతూ.. తుఫాను కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యల కు అత్యంత ప్రాధా న్యమిచ్చామని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల వరకు అధికారులు, సిబ్బంది రాత్రింబవళు ్ల పనిచేశారని పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు, షెల్టర్ క్యాంపులకు తరలించడంతో పాటు, వారికి అవసరమైన సదుపాయాలు కల్పించామని చెప్పారు. రెస్క్యూ, రిలీఫ్ కార్యక్రమాలు పూర్తిస్థాయిలో కొనసాగుతున్నాయని సీఎం తెలిపారు. వంట నష్టాన్ని మినహాయించి, ఇతర నష్టాలకు సంబంధించి అర్హులైన బాధితులకు గురువారం నుంచే ఆర్థిక సాయం అందించేలా చర్యలు చేపడతామని చెప్పారు. ఈ అంశంపై గురువారం వర్చువల్ కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. తుఫాను వల్ల జరిగిన నష్టంపై ప్రాథమిక అంచనాలను కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు. ఈ మేరకు కేంద్రానికి లేఖ రాయడంతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ఫోన్‌లో మాట్లాడి తుఫాను తీవ్రత, రాష్ట్రంపై దాని ప్రభావాన్ని వివరించినట్లు చెప్పారు. కొబ్బరి, ఇతర ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లిందని, సమగ్ర నష్ట నివేదికను కూడా త్వరలోనే కేంద్రానికి పంపిస్తామని y ï ¢ +# sÃ **సాంకేతికతతో కచ్చితమైన అంచనాలు**తుఫాను ప్రభావంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేల కూలాయని, పలు ప్రాంతాల్లో ఆస్తి నష్టం జరిగిందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15 వేల విద్యుత్ న్తంభాలు కూలిపోయినట్లు తెలిపారు. కోనసీమ, వశ్చిమ గోదావరి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా మిగతా జిల్లాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించామని పేర్కొన్నారు. ఈ రెండు జిల్లాల్లోనూ ఎల్లుండి సాయంత్రానికి విద్యుత్ సరఫరాను పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తామని వెల్లడించారు. రాష్ట్ర రహదారులు, రహదారుల పై రాకపోకలను బుధవారం రాత్రికే పునరుద్ధరణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో ఆహారం, ఔషధాలు అందిం చేందుకు డ్రోన్లను కూడా సిద్ధం చేశామని వివరించారు. గతంలో తుఫాను హెచ్చరికలు వచ్చినప్పుడు శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాల్సి వచ్చేదని సీఎం గుర్తుచేశారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో తుఫాను ప్రభావం ఏయే ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుందో ముందుగానే గుర్తించి, అక్కడే అధికార యంత్రాంగాన్ని మోహ రిస్తున్నామని వివరించారు. ప్రిడిక్షన్, యాక్యురేసీ, క్షేత్రస్థాయిలో అప్రమత్తత అనే విధానాలతో విపత్తును ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఐఎండీ సమాచారం, ఉ పగ్రహ ఛాయాచిత్రాలను ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ తుఫాను గమనాన్ని అంచనా వేశామని చెప్పారు. సముద్రంలో నెలకొన్న వివిధ వాతావరణ పరిస్థితుల కారణంగా తుఫాను ఏపీ తీరంపై సుమారు 10 గంటలపాటు నిలిచిపోయిందని, తీరం దాటే సమయంలో గరిష్ఠంగా గంటకు 150 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయని వెల్లడించారు. సుమారు 30 వేల మంది క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందితో టెలి కాన్ఫరెన్సుల ద్వారా నిరంతరం సమన్వయం చేసుకున్నామని తె లి పా రు. **మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం**తుఫాను ప్రభావంతో విశాఖపట్నంలో విద్యుత్‌పై చెట్టు కూలిన ఘటనలో ఇద్దరు, అనకాపల్లిలో ఒకరు, కోనసీమలో ఒకరు, భీమవరంలో మరొకరు ప్రాణాలు కోల్పోయారని ముఖ్యమం త్రి తెలిపారు. మృతుల కుటుంబా లకు ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని ప్రకటించారు. తుఫాను కారణంగా ఇళ్లు, పంటలు, దుకాణాలు, ఇతర ఆస్తులు నష్టపోయిన వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ముఖ్యమంత్రి తెలిపా రు. ముంపు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరిన బాధితులకు 25 కిలోల బియ్యం అందించాలని ఆదేశిం చినట్లు చెప్పారు. చేనేత కార్మికులు, మత్స్యకారులకు 50 కిలోల బియ్యంతో పాటు కిలో చొప్పున ఉ ల్లి, పంటనూనె, కందివప్పు అందిస్తామని ప్రకటించారు. షెల్టర్ క్యాంపుల్లో ఆశ్రయం పొందిన వారికి రూ.1,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. ఉ ద్యాన పంటలకు సంబంధించి అరటి పంటకు హెక్టారుకు రూ.35,000, టమాటాకు రూ.25,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. పత్తి, చెరకు తదితర పంటలకు హెక్టారుకు రూ.25,000 చొప్పున సాయం అందించే అంశాన్ని వెల్లడించారు. ఇతర పంటలకు నష్టం కేటగిరీల వారీగా పరిహారం అందిస్తామని చెప్పారు. వ్యవసాయ, ఉద్యాన వంటల నష్టాన్ని ఎన్యుమరేషన్ ద్వారా అంచనా వేసి రైతులను ఆదుకుంటామని తెలిపారు.**ప్రభావిత ప్రాంతంలో క్షేత్రస్థాయి పర్యటన**అర్నబ్ తుఫాను కారణంగా రాష్ట్రంలో వర్షపాతం పెరిగిందని సీఎం తెలిపారు. రాష్ట్ర సగటు లోటు వర్షపాతం 39 శాతం నుంచి 27 శాతానికి తగ్గిందని చెప్పారు. విశాఖపట్నంలో 21 సెంటీమీటర్లు, విజయనగరంలో 18 సెంటీమీ టర్లు, శ్రీకాకుళం జిల్లాలో 14 సెంటీమీటర్లు, కృష్ణా జిల్లాలో 9 సెంటీమీటర్ల మేర వర్షపాతం నమోదైందని వివరించారు. శ్రీకాకుళం నుంచి కృష్ణా జిల్లా వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయని పేర్కొన్నారు. వర్షపు నీటిని సమర్థంగా వినియోగించుకు నేందుకు ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేశామని, ఏ చెరువును నింపాలి, ఏ రిజర్వాయర్‌లోకి నీటిని మళ్లించాలన్న అంశాలపై కార్యాచ రణ రూపొందించామని తెలిపారు. ముందస్తు చర్యలు, కాలువల్లో అడ్డంకులను తొలగించడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఒక్క చెరువుకు కూడా గండి పడలేదని చెప్పారు. శ్రీకాకుళం, మన్యం జిల్లాల్లో మరికొంత వర్షం కురిసే అవకాశం ఉన్నందున అక్కడి ప్రజలను అప్రమత్తం చేశామని వెల్లడించారు. గత మూడు రోజులుగా నిరంతరం పనిచేసిన అధికారులు, జిల్లా కలెక్టర్లు, క్షేత్రస్థాయి సిబ్బందిని ముఖ్యమంత్రి అభినందించారు. తాను, అధికారులు, సిబ్బంది రాత్రంతా నిద్ర లేకుండా ప్రజలకు సేవలందించామని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన సూచనలను పాటిస్తూ ప్రజలు కూడా పూర్తిస్థాయిలో సహకరించారని పేర్కొన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండి సహాయక చర్యలను కొనసాగించాలని సూచించారు. గురువారం స్వయంగా ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి నష్టాన్ని పరిశీలిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. బాధితులకు వేగంగా సహాయం అందించి, ప్రజల్లో భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

ఎన్నికల వ్యయ నిర్వహణ విభాగం తనిఖీ

- పారదర్శకంగా అధికారుల పనితీరు ఉండాలి
- జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు బి.విజయ్ కుమార్



నిర్భయవార్త ప్రతినిధి :విజయవాడ:స్థానిక సంస్థలకు సంబంధించి జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు బి.విజయ్ కుమార్ బుధవారం విజయవాడ నగరపాలక సంస్థలోని పట్టణ స్థానిక సంస్థ ఎన్నికల వ్యయ నిర్వహణ విభాగాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోటీచేస్తున్న అభ్యర్థులు చేసిన ఖర్చుల వివరాలను నిర్వహిస్తున్న షాడో రిజిస్టర్లను పరిశీలించారు. అదేవిధంగా సభలు, ర్యాలీలు తదితర కార్యక్రమాలకు సంబంధించి వీడియో సర్వైలెన్స్ బృందం (వీఎస్‌టీ) సేకరించిన ఆధారాలను, సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకుల పర్యవేక్షణలోని అకౌంటింగ్ బృందాల ఖర్చు లెక్కింపు కోసం ఉపయోగిస్తున్న తీరును ధ్రువీకరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులు చక్రవర్తి పాల్గొన్నారు. ఎన్నికల వ్యయ నిర్వహణపై సంబంధిత అధికారులు, సిబ్బందికి పరిశీలకులు తగిన సూచనలు జారీచేశారు. విభాగం పనితీరు సంతృప్తికరంగా ఉన్నట్లు ఆయన గుర్తించారు. స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరిగేలా ఎన్నికల వ్యయ పర్యవేక్షణ బృందాలు సమన్వయంతో, అప్రమత్తంగా విధులు నిర్వహించాలని వ్యయ పరిశీలకులు బి.విజయ్ కుమార్ ఈ సందర్భంగా సూచించారు.

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ సవరణ... నవంబర్ 5న పోలింగ్.. 6న రీపోలింగ్.. 7న ఓట్ల లెక్కింపు,

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.లక్ష్మీశ.

నిర్భయవార్త ప్రతినిధి :విజయవాడ: అక్టోబర్ 28, 2026.:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్‌ను సవరించినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు.సవరించిన ఎన్నికల షెడ్యూల్ ప్రకారం..పోలింగ్ తేదీ నవంబర్ 5, 2026 (గురువారం), ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, రీపోలింగ్ (అవసరమైన చోట) నవంబర్ 6, 2026 (శుక్రవారం) ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందన్నారు. అలాగే ఓట్ల లెక్కింపు నవంబర్ 7, 2026 (శనివారం), ఉదయం 8 గంటల నుంచి ఉంటుందని, ఓట్ల లెక్కింపు పూర్తయిన వెంటనే ఫలితాల ప్రకటన చేయడం జరుగుతుందన్నారు.పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ఓట్ల లెక్కింపు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ఒకే రోజున ఉండటంతో పోలీసు, పోలింగ్ సిబ్బంది మరియు ఇతర అవసరమైన వనరుల సమర్థ వినియోగం కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ షెడ్యూల్‌ను సవరించినట్లు తెలిపారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం ఎన్నికల నిర్వహణకు సంబంధిత అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని, ఎన్నికల తేదీలపై ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.



పునరావాస కేంద్రాల్లో సంతృప్తికర ఏర్పాట్లు

- ఎవరికీ ఇబ్బంది లేకుండా సౌకర్యాల కల్పన
- నిరంతరం పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

నిర్భయవార్త ప్రతినిధి :విజయవాడ:ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, అర్నబ్ తుపాను ప్రభావిత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని వెల్లడించారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రంలో మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా 605 స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డుల పరిధిలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో మొత్తం 313 మంది ఆశ్రయం పొందుతున్నట్లు వెల్లడించారు. ఆయా కేంద్రాల్లో ప్రజలకు తాగునీరు, ఆహారం, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సేవలు తదితర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పునరావాస కేంద్రాల్లో పరిశుభ్రమైన వాతావరణాన్ని నిర్వహించాలని, ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని అధికారులకు సూచించారు. పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న వారికి ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్నం, రాత్రి భోజనం సక్రమంగా అందిస్తున్నారా లేదా అనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆహారం, తాగునీరు పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, అవసరమైన వారికి సకాలంలో వైద్య సహాయం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, మహిళలు, అనారోగ్య సమస్యలున్న వారికి ప్రత్యేక శ్రద్ధతో సహాయ సహకారాలు అందించాలని సూచించారు. నగరంతో పాటు జిల్లాలోని ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.



ప్రగతిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడి సిఎస్ లతో వీడియో సమావేశం


నిర్భయవార్త ప్రతినిధి :అమరావతి, అక్టోబరు 28:వివిధ ప్రగతి ప్రాజెక్టులను వేగవతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ఆదేశించారు.ఎర్రుపాలెం–అమరావతి–నంబూరు రైల్వే కనెక్టివిటీ,పిఎం ఏక్తా మాల్స్,బల్క్ డ్రగ్ పార్కుల అభివృద్ధి,పియం సేతు సహా ఐటిఐ ఇకోసిస్టమ్ వంటి ప్రగతి అంశాలపై బుధవారం ఆయన ఢిల్లీ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో వీడియో సమావేశం ద్వారా ఆయా ప్రాజెక్టుల ప్రగతిని సమీక్షించారు.వివిధ ప్రగతి ప్రాజెక్టలను సకాలంలో పూర్తి చేసే విధంగా రాష్ట్ర పభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ప్రధాని కోరారు. ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి ఎర్రుపాలెం–అమరావతి–నంబరు రైల్వే లైనుకు సంబంధించిన ప్రగతని సమీక్షిస్తూ ఈరైల్వే ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను త్వర్వితగతిన పూర్తి చేసి రైల్వేకు అప్పగించాలని సిఎస్ సాయి ప్రసాద్ ను ఆదేశించారు.అదే విధంగా అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో ఏర్పాటు చేస్తున్న బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సిఎస్ ను ఆదేశించారు.

ఆర్నాబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ పనులు:ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి

నిర్భయవార్త ప్రతినిధి :విజయవాడ:బుధవారం సాయంత్రం 5 గంటల వరకు అందిన నివేదిక ప్రకారం...– 857 ప్రభావిత గ్రామాల్లో 707 గ్రామాలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ– 979 సబ్‌స్టేషన్లలో 156 ప్రభావితం 135 పునరుద్ధరణ , (65) 33 కేవీ ఫీడర్లలో తుఫాన్ ప్రభావితం (57) పునరుద్ధరణ– 1995 మంది సిబ్బందితో 399 ప్రత్యేక బృందాలు ఏర్పాటు– ప్రాథమిక అంచనా ప్రకారం విద్యుత్ వ్యవస్థకు రూ.1.57 కోట్ల(ఒక కోటి యాభై ఏడు లక్షలు)నష్టంఆర్నాబ్ తుఫాన్ ప్రభావంతో ఏపీసీపీడీసీఎల్ పరిధిలోని పలు జిల్లాల్లో విద్యుత్ వ్యవస్థకు నష్టం వాటిల్లినప్పటికీ,



విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు అధికారులు, సిబ్బంది యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారని ఏపీసిపీడీసీఎల్ సీఎండీ పి పుల్లారెడ్డి తెలిపారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న విద్యుత్ లైన్లు, స్తంభాలు, సబ్‌స్టేషన్లు, ఫీడర్లు, ఇతర విద్యుత్ పరికరాలకు మరమ్మతులు చేపట్టి, విద్యుత్ సరఫరాను దశలవారీగా పునరుద్ధరిస్తున్నట్లు పేర్కొన్నారు.తుఫాన్ ప్రభావంతో మొత్తం 857 గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడగా, 707 గ్రామాల్లో సరఫరాను పునరుద్ధరించినట్లు సీఎండీ తెలిపారు. ఇంకా ఇంచుమించు 150 గ్రామాల్లో పునరుద్ధరణ పనులు ఈ రాత్రికి పూర్తి చేసి విద్యుత్ సరఫరా చేస్తామని తెలిపారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యంప్రజలు తెగిపడిన విద్యుత్ వైర్లు, నేలకొరిగిన విద్యుత్ స్తంభాలను తాకకుండా అప్రమత్తంగా ఉండాలని సీఎండీ సూచించారు. విద్యుత్ ప్రమాదాలు, సరఫరా అంతరాయాలకు సంబంధించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబర్ 1912కు తెలియజేయాలని కోరారు.జిల్లాల వారీగా కంట్రోల్ రూమ్ నంబర్లు కృష్ణ –6281709355,ఎన్టీఆర్–9440817561,బాపట్ల –9281413774,గుంటూరు –9440817526,ప్రకాశం–9440817491,పల్నాడు–7661019447.



శివగంగ డ్రెయిన్‌లో నీటి ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజి



నిర్భయవార్త ప్రతినిధి :మచిలీపట్నం: అక్టోబర్ 28, 2026: కృష్ణా జిల్లాలో అర్నబ్ తుపాను ప్రభావం నేపథ్యంలో వర్షపు నీరు సజావుగా పారేలా చేపట్టిన చర్యల్లో భాగంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజి బుధవారం మచిలీపట్నం నగర పరిధిలోని శివగంగ డ్రెయిన్‌లో నీటి ప్రవాహాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.నగరంలోని మూడు స్తంభాల సెంటర్‌తో పాటు, 216వ జాతీయ రహదారి సమీపంలోని సత్య కన్వెన్షన్ పక్కన ఉన్న శివగంగ డ్రెయిన్‌ను కలెక్టర్ పరిశీలించారు. డ్రెయిన్‌లో పేరుకుపోయిన గుర్రపు డెక్క, ఇతర అడ్డంకులను ఇటీవల తొలగించడంతో నీటి ప్రవాహం మెరుగుపడిన తీరును పరిశీలించారు.తుపాను ప్రభావంతో కురిసే వర్షాల కారణంగా డ్రెయిన్లలో నీరు నిలిచిపోకుండా, పొలాలు, పల్లపు ప్రాంతాల్లోని వర్షపు నీరు సజావుగా బయటకు వెళ్లేందుకు డ్రెయిన్లలో అడ్డంకులను తొలగించడం కీలకమని ఈ సందర్భంగా ఆయన అధికారులకు సూచించారు. నీటి ప్రవాహానికి ఆటంకాలు ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టడం ద్వారా నీరు నిలిచే పరిస్థితులను నివారించవచ్చని పేర్కొన్నారు.కలెక్టర్ వెంట డ్రైనేజీ, ఇరిగేషన్ శాఖల అధికారులు ఉన్నారు.



డైరెక్టర్ అంటే ఈ రేంజ్ గట్స్ ఉండాలి

సినిమా ఇండస్ట్రీలో ఒక అన్‌రిటెన్ రూల్ ఉంది.. సూపర్ స్టార్ డేట్లు దొరికితే ఎంతటి దర్శకుడైనా తన స్క్రిప్ట్‌ను మార్చేసుకుంటాడు సినిమా ఇండస్ట్రీలో ఒక అన్‌రిటెన్ రూల్ ఉంది.. సూపర్ స్టార్ డేట్లు దొరికితే ఎంతటి దర్శకుడైనా తన స్క్రిప్ట్‌ను మార్చేసుకుంటాడు. కానీ కథపై నిజమైన కన్విక్షన్ ఉంటే స్టార్ ఇమేజ్‌ను కూడా వక్కన పెట్టేయొచ్చని నిరూపించాడు జీతు మాధవన్. మొన్నటివరకు మోహన్ లాల్ తో సినిమా అంటూ పెద్ద ఎత్తున హంగామా నడిచింది. తీరా చూస్తే అంత పెద్ద ప్రాజెక్ట్ ను స్వయంగా రద్దు చేసుకున్నానని ఆయన ఓపెన్ గా చెప్పడం సౌత్ సినిమా వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.



'రోమాంచం', 'ఆవేశం' లాంటి సెన్సేషనల్ హిట్స్ తర్వాత ఎవరైనా సరే కాంబినేషన్ క్రేజ్ కోసం వెంపర్లాడతారు. మోహన్ లాల్ లాంటి దిగ్గజ నటుడు దొరికినప్పుడు ఎలాగైనా ఆ ప్రాజెక్ట్ పట్టాలెక్కించాలని చూస్తారు. అవసరమైతే యాక్షన్ సీక్వెన్స్‌లను కుదించి, తక్కువ రోజుల్లోనే కానిచ్చేద్దామని ఆలోచిస్తారు. కానీ జీతు మాత్రం ఆ రాజీ మార్గాన్ని ఎంచుకోలేదు. ఈ కథకు భారీగా వర్కింగ్ డేస్ అవసరమని, లాల్ ఏటన్ బిజీ షెడ్యూల్ వల్ల అంత సమయం కేటాయించలేకపోయారని ఉన్నదున్నట్లు చెప్పేశాడు. అంతేకాదు, ఒకరి కోసం రాసిన కథను మార్కెట్ కోసం మరొకరి చేతిలో పెట్టే ఆలోచన తనకు లేదని స్పష్టం చేశాడు. మోహన్ లాల్ ను దృష్టిలో పెట్టుకుని రాసిన కథను వేరే హీరోతో చేయలేనని తేల్చి చెప్పడం ఆయనలోని నిజమైన ఫిల్మ్ మేకర్ ను చూపిస్తోంది. క్వాలిటీ తగ్గించి, అడ్జస్ట్ అయి తెరకెక్కించడం కంటే అసలు ఆ సినిమానే ఆపేయడం నయమనుకోవడం చిన్న విషయం కాదు. కాంబినేషన్ల వెంట పడే ప్రస్తుత ట్రెండ్‌లో ఇలాంటి క్రియేటివ్ నిజాయితీ చాలా అరుదుగా కనిపిస్తుంది. కేవలం స్క్రిప్ట్ విషయంలోనే కాదు, క్యాస్టింగ్ ఎంపికలోనూ జీతు మాధవన్ రూట్ పూర్తిగా సపరేట్ గా ఉంది. సూర్య హీరోగా చేస్తున్న 'సీన్' సినిమాలో 'ప్రేమలు' ఫేమ్ నస్లెన్ ను విలన్ గా పెట్టడమే ఇందుకు నిదర్శనం. సాధారణంగా సూర్య లాంటి మాస్ హీరోకు ఎదురుగా ఒక పవర్ ఫుల్, భారీ కటౌట్ ఉన్న రొటీన్ విలన్ ను పెడతారు. అలాంటిది చాక్లెట్ బాయ్ ఇమేజ్ ఉన్న ఒక యంగ్ కుర్రాడిని మెయిన్ ప్రతినాయకుడిగా మార్చడం ఒక క్రేజీ ఆలోచన. సోషల్ మీడియాలో నడిచిన రకరకాల ఫ్యాన్ థియరీలను ఆయన కొట్టిపారేశాడు. సూర్య డబుల్ రోల్ చేస్తున్నాడంటూ వచ్చిన ప్రచారంలో నిజం లేదని తేల్చేశాడు. నస్లెన్ హీరో టీమ్ లో ఉండడని, అతనే అసలైన విలన్ అని క్లారిటీ ఇచ్చాడు. రెగ్యులర్ మూస పద్ధతులను బ్రేక్ చేస్తూ, ఒక అమాయకపు ముఖం వెనుక ఉన్న భయంకరమైన కోణాన్ని చూపించాలనుకోవడం ఆయన విలక్షణమైన టేకింగ్ కు నిదర్శనం. స్టార్ల కాల్షీట్ల కోసం కథలను చంపేసే రోజుల్లో జీతు మాధవన్ లాంటి మేకర్స్ ధోరణి ఇండస్ట్రీకి ఒక మంచి ఉదాహరణ. కంటెంట్ క్వాలిటీ కోసం సూపర్ స్టార్ సినిమాను వదులుకోవడం, మరోవైపు రొటీన్ విలనిజానికి భిన్నంగా నస్లెన్ లాంటి సాఫ్ట్ యాక్టర్ ను బరిలోకి దించడం నిజంగా పెద్ద డేరింగ్ స్టెప్. డైరెక్టర్ విజన్ ఇంత బలంగా ఉన్నప్పుడు, తెరపై వచ్చే ఫలితం కూడా అంతే ఫ్రెష్ గా ఉంటుందనడంలో సందేహం లేదు. ఇక కంటెంట్ ఎంతవరకు క్లిక్ అవుతుందో చూడాలి.

బాలీవుడ్‌లో ఆదర్శ భర్త ఎవరు?

బాలీవుడ్ చలనచిత్ర పరిశ్రమలో ప్రేమ.. పెళ్లిళ్లు బంధాలు ఎప్పుడూ వార్తల్లో నిలుస్తూనే ఉంటాయి. బాలీవుడ్ చలనచిత్ర పరిశ్రమలో ప్రేమ.. పెళ్లిళ్లు బంధాలు ఎప్పుడూ వార్తల్లో నిలుస్తూనే ఉంటాయి. అనేక మంది నటీనటులు జీవిత భాగస్వాములను ఆదర్శంగా కొనియాడుతుంటారు. అయితే ఈ తరం స్టార్లలో నిజమైన ఆదర్శ భర్త ఎవరు అనే ప్రశ్న ఎదురైనప్పుడు చాలామంది ప్రస్తుత తరం హీరోల పేర్లు చెబుతుంటారు. కానీ బాలీవుడ్ నటి ఈషా డియోల్ మాత్రం ఈ విషయంలో ఏమాత్రం ఆలోచించకుండా తన తండ్రి.. హి-మాన్ ధర్మేంద్ర పేరే చెప్పి ఆశ్చర్యపరిచారు. ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈషా డియోల్‌కు బాలీవుడ్ పరిశ్రమ మొత్తంలో ఆదర్శవంతమైన భర్త ఎవరు?" అనే ప్రశ్న ఎదురైంది. దానికి ఆమె క్షణం కూడా ఆలోచించకుండా



చిరునవ్వుతో తండ్రి ధర్మేంద్ర పేరును వెల్లడించారు. తల్లి డ్రీమ్ గర్ల్ హేమమాలిని పట్ల తండ్రి చూపించే ప్రేమాభిమానాలు.. బాధ్యతాయుతమైన ప్రవర్తనే ఆయన్ని అత్యుత్తమ భర్తగా నిలబెట్టాయని గర్వంగా పంచుకున్నారు. ధర్మేంద్ర – హేమమాలినిల దాంపత్య బంధం బాలీవుడ్‌లోనే అత్యంత అరుదైనదిగానూ.. ఆదర్శవంతమైనదిగానూ పేరొందింది. ఎన్నో ఏళ్లుగా ఒకరికొకరు తోడుగా నిలుస్తూ జీవితంలోని కష్టసుఖాల్లోనూ పరస్పర గౌరవాన్ని కాపాడుకోవడం వారి ప్రత్యేకత అని ఈషా పేర్కొన్నారు. ఒక భర్తగా తన తల్లికి ఆయన ఇచ్చిన గౌరవం.. రక్షణ.. అనంతమైన ప్రేమ తర్వాతి తరాలకు మార్గదర్శకమని అభిప్రాయపడ్డారు. తమ కుటుంబంలో తండ్రి ధర్మేంద్ర పాత్ర కథానాయకుడిగానే కాకుండా.. కుటుంబ వ్యవస్థకు బలమైన పునాదిగా నిలిచిందని ఈషా తెలిపారు. హేమమాలిని వ్యక్తిగత, రాజకీయ జీవితంలో సాధించిన విజయాల వెనుక ధర్మేంద్ర ప్రోత్సాహం ఎంతో ఉందని.. భార్య ఎదుగుదలను చూసి గర్వపడే భర్త దొరకడం ఎంతో అదృష్టమని కొనియాడారు. ఈ గుణాలే ఆయన్ని నిజమైన ఆదర్శ భర్తగా మార్చాయన్నారు.నేటి కాలంలో బంధాలు, అనుబంధాలు చిన్న చిన్న కారణాలకే విచ్ఛిన్నమవుతున్న తరుణంలో ధర్మేంద్ర – హేమమాలిని దంపతుల జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమని ఈషా వ్యాఖ్యానించారు. నటుడిగా వెండితెరపై కోట్ల మంది అభిమానాన్ని సంపాదించుకున్న తండ్రి నిజ జీవితంలో మంచి భర్తగా, బాధ్యతాయుతమైన తండ్రిగా సాధించిన విజయమే తమకు ఎంతో విలువైనదని భావోద్వేగంగా వెల్లడించారు. చివరగా ఒక మహిళ భాగస్వామిలో వెతుక్కునే అన్ని మంచి గుణాలు, నిబద్ధత తన తండ్రిలోనే పుష్కలంగా ఉన్నాయని ఈషా ముగించారు. అందుకే బాలీవుడ్‌లో ఎంతమంది నటులు ఉన్నా? భర్త అనే స్థానానికి నిలువెత్తు రూపం తన తండ్రి ధర్మేంద్ర మాత్రమేనని కుండబద్దలు కొట్టినట్లు స్పష్టం చేశారు.

అరుంధతి, మహానటి సినిమాలు హిట్టే.. కానీ హీరోయిన్ల కెరీర్‌లో ఆ కష్టాలేంటి?

సినిమా ఇండస్ట్రీలో ఒక బ్లాక్‌బస్టర్ సినిమా హీరో.. హీరోయిన్ల కెరీర్‌ను మార్చేస్తుందని చాలామంది అనుకుంటారు. సినిమా ఇండస్ట్రీలో ఒక బ్లాక్‌బస్టర్ సినిమా హీరో.. హీరోయిన్ల కెరీర్‌ను మార్చేస్తుందని చాలామంది అనుకుంటారు. కానీ ఒక్క హిట్ సినిమా వచ్చినంత మాత్రాన హీరోయిన్ కెరీర్ బాగానే ఉంటుందని చెప్పలేం. బయట సాధారణంగా ఉద్యోగాల కోసం అందరూ ఎంతలా టెన్షన్ పడుతూ ఉంటారో.. సినిమా ఇండస్ట్రీలో కూడా స్టార్ హీరోయిన్ల సైతం అవకాశాల కోసం అంటే టెన్షన్ పడాలి ఏమో అన్న విషయం.. కీర్తి సురేష్ తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూ వింటే అనిపిస్తుంది. మహానటి సినిమాతో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఆమెకు, ఆ సినిమా తర్వాత అవకాశాలే రాలేదంట. 2018లో విడుదలైన 'మహానటి' సినిమా దివంగత నటి సావిత్రి జీవిత కథ ఆధారంగా తెరకెక్కింది. ఈ సినిమాలో సావిత్రి పాత్రలో కీర్తి సురేష్ అద్భుతంగా నటించారు. ఈ సినిమా తెలుగు సినిమా ఇండస్ట్రీలోనే ఒక కల్ట్ బ్లాక్ బస్టర్ అని చెప్పవచ్చు. ఈ చిత్రంలో నటనకు గాను కీర్తి సురేష్ ఉత్తమ నటిగా జాతీయ చలనచిత్ర అవార్డును కూడా అందుకున్నారు. ఒకరకంగా ఈ సినిమాలో కీర్తి సురేష్ నటించడం కన్నా జీవించింది అని చెప్పవచ్చు. కానీ అంత గొప్ప నతన తర్వాత అలానే అంత పెద్ద విజయం సాధించిన తర్వాత కూడా కీర్తి సురేష్‌కు ఊహించని పరిస్థితి ఎదురైంది. మహానటి విడుదలైన తర్వాత దాదాపు ఆరు నెలల పాటు ఆమెకు కొత్త సినిమా అవకాశాలు రాలేదని తాజాగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఈ విషయం తనకు కూడా ఆశ్చర్యాన్ని కలిగించింది. మహానటి కంటే ముందు కీర్తి సురేష్ ఎక్కువగా సాధారణ యువతి పాత్రల్లో కనిపించేవారు. కానీ ఈ సినిమా తర్వాత ఆమెపై దర్శకుల అభిప్రాయం మారిపోయింది. అరుంధతి సినిమా తరువాత అనుష్కకు ఎలాంటి పరిస్థితిలు ఏర్పడ్డాయో ఒకరకంగా కీర్తి సురేష్ కి



కూడా అలాంటి పరిస్థితులే మహానటి తర్వాత ఏర్పడ్డాయి.ూశ్రీంశీ =ఘుఽ – దీఅస్త్రస్త్ర దీశీంం ఎవశ్రీబస్త్రబ 10: ఈసారి నామినేషన్ బరిలో ఎనిమిది మంది! 2013 నుంచి 2018 వరకు వరుస సినిమాలతో బిజీగా ఉన్నానని కీర్తి చెప్పారు. షూటింగ్, భోజనం, నిద్రతోనే తన రోజులు గడిచిపోయేవని తెలిపారు. అయితే, ఆరు నెలల విరామం తన ఆరోగ్యంపై దృష్టి పెట్టడానికి, వ్యాయామం చేయడానికి ఉపయోగపడిందని చెప్పారు. అలాగే డబ్బును ఎలా నిర్వహించుకోవాలో కూడా నేర్చుకున్నానని వెల్లడించారు. ఈ పరిణామాలు సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్ల కెరీర్ ఎలా ఉంటాయో అర్థం అయ్యేలా చేస్తున్నాయి. ఒక బ్లాక్‌బస్టర్ తర్వాత హీరోలకు వరుస అవకాశాలు రావచ్చు. కానీ హీరోయిన్లకు మాత్రం మంచి సినిమా చేసినా సరైన పాత్రలు దొరుకుతాయనే గ్యారంటీ ఉండదు. మొత్తం మీద గొప్ప గొప్ప మహానటులకు కూడా మన తెలుగు సినిమా ఇండస్ట్రీలో గ్యారెంటీ లేదా అన్న అనుమానం అందరికీ వ్యక్తం అవుతుంది.

సామాన్యుడు తెగిస్తే ఏకే 47.. గురూజీ రివీల్ చేసిన అసలు కథ!

త్రివిక్రమ్ సినిమా వేదికలపై మాట్లాడితే అందులో ప్రమోషన్ కంటే జీవిత పాఠాలే ఎక్కువగా కనిపిస్తాయిత్రివిక్రమ్ సినిమా వేదికలపై మాట్లాడితే అందులో ప్రమోషన్ కంటే జీవిత పాఠాలే ఎక్కువగా కనిపిస్తాయి. 'ఆదర్శ



కుటుంబం' ఈవెంట్ లో ఆయన పంచుకున్న ఆలోచనలు వింటుంటే ఇది రెగ్యులర్ కామెడీ ఫ్యామిలీ డ్రామా కాదని అర్థమవుతోంది. కలహప్రియత్వం, పద్మవ్యూహం లాంటి లోతైన విషయాలను ప్రస్తావిస్తూ నేటి సమాజ పోకడలను ఆయన విశ్లేషించిన తీరు ప్రాజెక్ట్ పై ఉన్న అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. శ్రీకృష్ణుడు యాదవులు అంతమయ్యే సమయంలో చెప్పిన ఉద్ధవ గీతను ప్రస్తావిస్తూ త్రివిక్రమ్ చేసిన వ్యాఖ్యలు ఆలోచింపజేస్తున్నాయి. కలికాలంలో మనుషుల్లో కోరికలు పెరిగి, గొడవలు పెట్టుకోవడాన్ని ఎంజాయ్ చేసే కలహప్రియత్వం ఎక్కువవుతుందని కృష్ణుడు ఎప్పుడో చెప్పినట్లు అర్థమయ్యేలా వివరించారు. నేటి సోషల్ మీడియాలో రెండు మంచి కామెంట్లకు ఇరవై నెగెటివ్ ట్రోల్స్ ఎందుకు కనిపిస్తున్నాయో చెప్పడానికి ఈ పాయింట్ ను లింక్ చేశారు. కథలో అసలైన సంఘర్షణ బయట శత్రువుల కంటే మనుషుల మైండ్‌సెట్ చుట్టూనే తిరుగుతుందనే హింట్ ఇక్కడ దొరుకుతోంది. త్రిగుణ్ వర్షిణిల మధ్యలో ముకేశ్ కామెడీ ఈ క్రమంలోనే కుటుంబం అనే వ్యవస్థను ఆయన ఒక పద్మవ్యూహంతో పోల్చారు. స్నేహితులను ఎంచుకోవచ్చు, ప్రేమను కోరుకోవచ్చు గానీ కుటుంబం అనేది మన ప్రమేయం లేకుండా దక్కే ఒక బంధం. అలాంటి బంధాన్ని కాపాడుకోవడానికి చిట్టిబాబు, స్వర్ణ లాంటి సాధారణ వ్యక్తులు ఎంత దూరం ప్రయాణించారనేదే అసలైన కథ అని త్రివిక్రమ్ రివిల్ చేశారు. ఇంటికి ముప్పు వచ్చినప్పుడు ఒక సామాన్యుడు తెగిస్తే ఎంతటి విధ్వంసం సృష్టిస్తాడో దర్శకుడు చాలా బలంగా ఎస్టాబ్లిష్ చేశారు. పద్మవ్యూహంలోకి దిగినప్పుడు అందులోనే చిక్కుకుని అభిమన్యుడిలా మిగిలిపోతామా లేక పోరాడి అర్జునుడిలా గెలిచి వస్తామా అన్నదే కథలోని అసలైన సవాల్ అని గురూజీ హైలెట్ చేశారు. ఇంటి రక్షణ కోసం ఒక సాధారణ గృహస్థు చేసే పోరాటాన్ని మహాభారత యుద్ధంతో పోల్చడం త్రివిక్రమ్ పెన్ పవర్ కు నిలువెత్తు రూపం. క్లాస్ ఫ్యామిలీ కథకు 'ఏకే 47' అనే గన్ పేరును ఎందుకు జత చేశారో ఈ విశ్లేషణతో ఒక క్లారిటీ వచ్చేసింది. ఇక వెంకటేష్ ఇమేజ్ గురించి త్రివిక్రమ్ చెప్పిన నిర్వచనం అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంది. రక్తం చిందించే కత్తులు, సుమోలు గాల్లో లేపకుండా కుటుంబ కథలతోనే దశాబ్దాలుగా తిరుగులేని సూపర్ స్టార్ గా కొనసాగుతున్న ఏకైక నటుడు వెంకీ. కుటుంబమే ఆయన అసలైన మాస్, కుటుంబమే ఆయన మజిల్ అంటూ ఇచ్చిన ఎలివేషన్ అదిరిపోయింది. 'నువ్వు నాకు నచ్చావ్' నాటి వెంకీ నమ్మకంతో మొదలైన వీరి ప్రయాణం, ఇన్నాళ్లకు మరో స్థాయికి చేరింది. ఆ రోజు ఆయన ఇచ్చిన సపోర్ట్ ఎప్పటికీ మర్చిపోలేననీ త్రివిక్రమ్ అన్నారు. తప్పకుండా ఈ సినిమా అందరికీ నచ్చుతుందని తెలిపారు. చివరగా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న ఆంధ్ర ప్రజలు క్షేమంగా ఉండాలని, ఈ తుపాను వాళ్లకు కన్నీళ్లు కాకుండా కేవలం నీళ్లనే ఇవ్వాలని కోరుకున్నారు.

దుమ్మురేపుతున్న 'భోగి' పాటలు

శర్వానంద్ పీరియడ్ యాక్షన్ డ్రామా 'భోగి' ఆల్బమ్ టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. శర్వానంద్ పీరియడ్ యాక్షన్ డ్రామా 'భోగి' ఆల్బమ్ టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. సంపత్ నంది దర్శకత్వంలో 1960ల బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేకే రాధామోహన్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ రాగా, తాజాగా విడుదలైన పాటలు కూడా ప్రేక్షకులను కట్టిపడేస్తున్నాయి. ఇప్పటివరకు విడుదలైన 'ఎగిలివారంగ', 'అన్నయ్య పానం' పాటలకు మంచి స్పందన వస్తోంది. 'ఎగిలివారంగ' పాట పల్లె వాతావరణాన్ని, తెలంగాణ మట్టి వాసనను ప్రతిబింబిస్తూ అప్పటి గ్రామీణ జీవనశైలిని కళ్లకు కట్టినట్లు ఆవిష్కరించింది. ఇక 'అన్నయ్య పానం' పాట చెల్లెళ్లపై అన్నయ్య చూపించే నిస్వార్థమైన ప్రేమ మనసుకు హత్తుకునేలా ప్రజెంట్ చేసింది. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో అందించిన సంగీతానికి చంద్రబోస్ సాహిత్యం మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది. 'అన్నయ్య పానం' పాటలో అన్నాచెల్లెళ్ల మధ్య ఉండే అనురాగం, త్యాగం, విడదీయలేని అనుబంధాన్ని తన పదాలతో అద్భుతంగా ఆవిష్కరించారు.



అలాగే 'ఎగిలివారంగ' పాటలో అప్పటి పల్లె జీవనానికి తన సాహిత్యంతో ప్రాణం పోశారు. 'ఎగిలివారంగ' పాటకు నల్గొండ గద్దర్ నర్సన్న, 'అన్నయ్య పానం' పాటకు సింగర్ శ్రీకృష్ణ అందించిన గాత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సంగీతం, సాహిత్యం, గాత్రం కలగలిసి ఈ పాటలకు మరింత సహజత్వాన్ని తీసుకొచ్చాయి. పాటల్లోని భావోద్వేగాలు, నటీనటుల పెర్ఫార్మెన్స్ మరో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. శర్వానంద్ తన సహజమైన లుక్‌తో, నేచురల్ పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకున్నారు. ముఖ్యంగా అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని ఆవిష్కరించే సన్నివేశాల్లో ఆయన నటన అద్భుతంగా ఉంది.

Edited, Printed, Published and Owned by Bavanari Ravi kumar. Printed at M/s Manikanta Enterprises, H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State.
Published at H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State. Editor: Bavanari Ravi Kumar. RNI No.TELTEL/2014/55197